# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, ఫిబ్రవరి 14, 2024






## రూ.10 లక్షల డిమాండ్.. ఏసీబీ వలలో తహసీల్దార్

**మేడ్చల్:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట తహసీల్దార్ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) వలకు చిక్కారు. రూ.10 లక్షలు లంచం తీసుకుంటూ మంగళవారం తహసీల్దార్ సత్యనారాయణ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఓ వ్యక్తికి సంబంధిచిన భూమికి పట్టాదారు పాసుబుక్ జారీ చేసేందుకు సదరు తహసీల్దార్ రూ.10 లక్ష లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పక్కా ప్రణాళికతో సత్యనారాయణ డ్రైవర్ డబ్బులు తీసుకునే క్రమంలో రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు అతన్ని పట్టుకున్నారు. అయితే తహసీల్దార్ సత్యనారాయణ తీసుకోమని చెబితేనే తాను లంచం డబ్బు తీసుకున్నానని డ్రైవర్ తెలిపారు. దీంతో ఏసీబీ అధికారులు.. తహసీల్దార్ సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు.

# దోపిడీకి కాళేశ్వరం బలి

## రూ.లక్ష కోట్ల ఖర్చు.. లక్ష ఎకరాలకూ నీరివ్వలేదు

**అక్రమాలకు బాధ్యులపై విచారణ చేయిస్తున్నాం**
**అవసరమైతే రెవెన్యూ రికవరీ యాక్టు**
**నేడు అసెంబ్లీలో సాగునీటిపై శ్వేతపత్రం**
**కేసీఆర్ చెప్పింది ఏటా 180 టీఎంసీలు..**
**అయిదేళ్లలో ఎత్తిపోసింది 162 టీఎంసీలే**
**కుర్చీ పోయినందుకే నల్గొండ సభకు కేసీఆర్**
**మేడిగడ్డ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**
**మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి బ్యారేజీ సందర్శన**



**మేడిగడ్డ నుంచి వాయిస్ టుడే ప్రతినిధి:** 'మేడిగడ్డ బ్యారేజీలో రెండు మూడు పిల్లర్లు కూలితే తప్పా? అని కేసీఆర్ అంటు న్నారు. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతు న్నారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టినా లక్ష ఎకరాలకు కూడా నీరివ్వలేదు. మీ లక్ష కోట్ల దోపిడీకి కాళేశ్వరం బలై పోయింది. కేసీఆర్ అవినీతికి మేడిగడ్డ కుంగిపో యింది. అన్నారం సున్నమైంది. కుంగింది ప్రాజెక్టు కాదు.. తెలంగాణ ప్రజల నమ్మకం' అని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. రీడిజైనింగ్ పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తన బండారం బయటపడుతుందన్న భయంతోనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ నల్గొండలో సభ పెట్టారని రేవంత్ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో గోదావరిపై నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీని సీఎంతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, జుల్ఫికర్, ఎమ్మెల్సీ మీర్జా హుస్సేన్ తదితరులు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం సభ నిర్వహించారు. ఈ వేదికపై కాళేశ్వరం ఎత్తిపోతలు, ప్రాణహిత- చేవెళ్ల రీడిజైన్‌పై ఇన్‌ఛార్జి ఈఎన్సీ సుధాకర్, విజిలెన్స్ నివేదికపై డీజీ రాజీవ్ రతన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను వివరించారు. నల్గొండ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా స్పందించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు పెనుప్రమాదంలో ఉన్నాయని.. నీళ్లు నింపితే అవి కొట్టుకుపోయే, కుప్పకూలే ప్రమాదంలో ఉన్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంతో కోటి ఎకరాలకు నీళ్లిచ్చామంటూ కేసీఆర్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధాలని రుజువైందన్నారు. ఏటా విద్యుత్తు బిల్లులే రూ.10,500 కోట్లు కట్టాలని.. బ్యాంకు రుణవాయిదాలు, ఇతర ఖర్చులు కలిపితే ఏటా రూ.25,000 కోట్లు ఖర్చవుతాయని వివరించారు. సాగునీటి రంగంపై బుధవారం అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శ్వేతపత్రం ప్రవేశపెడతారని ప్రకటించారు.

**మీ గౌరవాన్ని తగ్గించం.. సభకు రండి**

మీరు అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. మీ గౌరవాన్ని ఏ మాత్రం తగ్గించం.. ఏ సూచనలు ఇచ్చినా వినేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాగునీటిపై సభలో శ్వేతపత్రం ప్రవేశపెడతారు. ఆ చర్చలో పాల్గొనండి. కృష్ణా జలాల్ని కాపాడుకునేందుకు కేంద్రంతో ఎలా కొట్లాడాలో మీ అనుభవంతో సూచనలు చేయాలి - సీఎం రేవంత్‌రెడ్డి

### కుంగిన మేడిగడ్డను కప్పిపెట్టారు

'మేడిగడ్డ కుంగినపుడు మేం వెళ్లి చూడాలనుకుంటే

- మిగతా 2వ పేజీలో



# కట్టె కాలేవరకు పులిలా కొట్లాడతా

**కృష్ణా జలాలపై హక్కు.. జీవన్మరణ సమస్య**
**న్యాయమైన వాటా కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి**
**కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదు**
**అక్కడ కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఎత్తిపోసే అవకాశం**
**నన్నూ, మా ప్రభుత్వాన్నీ బద్నాం చేయాలని చూస్తున్నారు**
**కాంగ్రెస్ వారికి కావాల్సింది పదవులు, పైరవీలే..**
**హామీలపై తప్పించుకుంటామంటే ఊరుకోం**
**నల్గొండ సభలో భారాస అధినేత కేసీఆర్**

తెలంగాణకు అన్యాయం జరిగితే నా కట్టె కాలేవరకు కొట్లాడుతాను. గత సర్కారు చేసిన పనుల కంటే ఎక్కువ చేసి కొత్త ప్రభుత్వం మెప్పు పొందాలి. నాలుగు మంచి పనులు చేస్తామన్న ఆరాటం ఉండాలి. కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చూస్తున్నాం. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టాలని చూస్తున్నారు. నన్ను తిడితే పెద్దోళ్లు అవుతారా? అధికారం శాశ్వతం కాదు. ప్రజల హక్కులు, నీళ్ల వాటా శాశ్వతం. కేసీఆర్

**నల్గొండ:** కృష్ణా జలాలపై హక్కు తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య అని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. నల్గొండ సభ ఎవరికీ వ్యతిరేక, రాజకీయ సభ కాదని.. ఇది పూర్తిగా ఉద్యమ, పోరాట సభ అని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం తక్షణం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని మోదీని నిలదీయాలని, వాటాపై స్పష్టత ఇచ్చేందుకు బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు ఆరు నెలల గడువు విధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు కావాల్సింది పదవులు, పైరవీలు, డబ్బులేనని ఆరోపించారు. ట్రైబ్యునల్ వద్ద న్యాయమైన వాటా తేలేవరకు కృష్ణా పరీవాహక ప్రాంతంలోని మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం జిల్లాల ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణపై నల్గొండలో మంగళవారం భారాస నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. సుమారు రెండున్నర నెలల విరామం అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు.

### ఈ ప్రాంతానికి తక్కువేం చేయలేదు

"రాష్ట్ర ప్రభుత్వానికి, నాయకులకు, బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు, కేంద్ర ప్రభుత్వానికి, జలవనరుల శాఖ మంత్రితో పాటు ఇక్కడి నీళ్లను తీసుకుపోవాలనుకునే స్వార్థ శక్తులకు ఈ సభ ఒక హెచ్చరిక. రైతులంతా బాగుండాలనేది నా తపన. పదేళ్ల పాలనతో ఈ ప్రాంతానికి నేనేం తక్కువ చేయలేదు. పాలమూరు ఎత్తిపోతల పనులు 80 శాతం పూర్తయ్యాయి. కేంద్రం సహకరించకపోయినా ముందుకెళ్లాం. పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వండి. తెలంగాణ ఏర్పాటు సమయంలో నాటి యూపీఏ ప్రభుత్వం ఒక ఏడాది సర్దుబాటు చేసుకోండని చెబితే విన్నాం. కృష్ణా జలాల్లో వాటాలు తేల్చాలని ఆ తర్వాత వచ్చిన మోదీ ప్రభుత్వానికి వందల లేఖలు రాశాం. సుప్రీంకోర్టుకు వెళ్లాం. సుప్రీంలో కేసు వెనక్కు తీసుకుంటే ట్రైబ్యునల్ వేస్తామని కేంద్రం చెప్పింది. నీటి వాటాల కోసం వారం పాటు లోక్‌సభను స్తంభింపజేశాం. ఈ ఒత్తిడికి తలొగ్గి

- మిగతా 2వ పేజీలో

## కాళేశ్వరం.. స్వతంత్ర భారతంలో భారీ కుంభకోణం

2లో

దీనిపై క్రిమినల్ విచారణ చేపడతాం
నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



## కాళేశ్వరంపై లేనిపోని ఆరోపణలు

కాంగ్రెస్ నేతలపై మాజీమంత్రి హరీశ్‌రావు



2లో

## నల్లగొండను నాశనం చేసిందే నువ్వు

కేసీఆర్‌పై కోమటిరెడ్డి ధ్వజం
పార్లమెంటు ఎన్నికల కోసమే ఈ నాటకాలు

# మేడిగడ్డపై సీబీఐ విచారణ అంటే ఎందుకు భయం?

**రాజకీయ లబ్ధి కోసమే తెరపైకి కృష్ణా, కాళేశ్వరం వివాదం**
**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటేస్తే మూసీలో వేసినట్టే**
**ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆ రెండు పార్టీలు**
**కేంద్ర పర్యాటకశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి**



**వరంగల్:** 'కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు, అవినీతిపై గత సీఎం కేసీఆర్ సీబీఐ దర్యాప్తునకు ముందుకు రాలేదు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరడం లేదో ముఖ్యమంత్రి చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే.. కాళేశ్వరంపై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందించడం లేదు. మేడిగడ్డపై సీబీఐ విచారణకు ఆ రెండు పార్టీలు ఎందుకు ముందుకు రావడం లేదో చెప్పాలి' అని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం వరంగల్‌లో పార్టీపార్లమెంట్ కార్యాలయం ప్రారంభం, వేయిస్తంభాల ఆలయం కల్యాణ మంటపం పనులను పరిశీలించిన అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ఇచ్చిన తర్వాత నాటి బీఆర్ఎస్ సర్కారు, ఎన్నికల తర్వాత నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉత్తరాలు పంపినా స్పందించలేదన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 21 మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని వార్తలు రాగానే.. మరుసటి రోజు 22న తాను కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాశానని, ఆ తర్వాతి రోజే భారత ప్రభుత్వ జలశక్తి శాఖ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి.. మేడిగడ్డకు పంపిందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్టోబర్ 24, 25న ఆ రెండు రోజులు డ్యామ్ సేఫ్టీ అథారిటీ.. రాష్ట్ర అధికారులను వివరాలు అడిగి నవంబర్ 1న ప్రాథమిక నివేదిక తయారు చేసి రాష్ట్రానికి పంపిందన్నారు.

## నాగార్జునసాగర్‌కు ఎన్డీఎస్ఏ బృందం

**ప్రధాన డ్యామ్, స్పిల్‌వేలను పరిశీలించిన అధికారులు**
**గేట్లు, సీపేజీ, మరమ్మతుల వివరాలపై, పరిస్థితులపై ఆరా**
**నేడు, రేపు కూడా కొనసాగనున్న పరిశీలన**

**నాగార్జునసాగర్:** 'నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)' బృందం మంగళవారం నాగార్జున సాగర్ ప్రాజెక్టును సందర్శించింది. తొలుత విజయవిహార్ అతిథిగృహంలో తెలంగాణ, ఆంధ్ర ఇంజనీర్లతోపాటు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), కృష్ణాబోర్డు (కేఆర్ఎంబీ) సభ్యులతో ఎన్డీఎస్ఏ అధికారులు సమావేశమయ్యారు. 2009లో వచ్చిన భారీ వరదల నుంచి డ్యామ్‌ను ఏవిధంగా కాపాడారు? వచ్చిన వరదను ఎలా విడుదల చేశారన్న అంశాలపై చర్చించారు. తర్వాత ప్రధాన డ్యామ్ ను, ప్రాజెక్టు లోపలి గ్యాలరీలను, అక్కడి సీపేజీ (జాలు నీరు)లను పరిశీలించారు. సీపేజీ నీటి మళ్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు స్పిల్‌వేపై ఉన్న వాక్‌వే బ్రిడ్జి మీదుగా వెళ్లి స్పిల్‌వేను పరిశీలించారు. ప్రాజెక్టు గేట్ల పరిస్థితి, స్పిల్ వేకు అవసరమైన మరమ్మతులు, నిర్వహణ వివరాలను ఆరా తీశారు. స్పిల్‌వే దిగువన బకెట్ పోర్షన్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎన్డీఎస్ఏ బృందంలో సీడబ్ల్యూసీ డైరెక్టర్ రమేశ్‌కుమార్, రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్(ఎస్‌డీఎస్‌వో) సీఈ ప్రమీల, ఇతర ఇంజనీర్లు ఉన్నారు. ఈ పరిశీలనలో తెలంగాణ నుంచి చీఫ్ ఇంజనీర్ వి.అజయ్‌కుమార్, డ్యామ్ ఎస్ఈ పీవీఎస్ నాగేశ్వర్‌రావు, ఇతర ఇంజనీర్లు పాల్గొనగా.. ఏపీ నుంచి చీఫ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, ఎస్ఈ వరలక్ష్మి పాల్గొన్నారు.

# మెడికో రచనా కేసులో ఏం జరిగింది?



**మెడికో రచనారెడ్డి మృతికి కారణమేంటీ?**
**పోలీసులు ఏం చెబుతున్నారు?**
**కుటుంబ సభ్యులు ఏమంటున్నారు?**

**సంగారెడ్డి:** మెడికో రచనా రెడ్డి ఆత్మహత్య కేసులో కొత్త అనుమానాలు బయటకు వస్తున్నాయి. ఇటీవల ఆమె పెళ్లి నిశ్చయం కాగా.. ఆ వ్యవహారంలో ఏర్పడిన మనస్పర్థల వల్ల ఆమె డిప్రెషన్‌కు వెళ్లినట్టు.. దాని వల్లే ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డారని సన్నిహితులు భావిస్తున్నారు. అమీన్ పూర్ సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. "రచనారెడ్డి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని ప్రాథమికంగా అంచనాకు వచ్చాం. ఆమె కారులో కొన్ని ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నాం. ఆమెకు ఎంగేజ్‌మెంట్ జరిగింది. ఈ మార్చిలో వివాహానికి పెద్దలు నిర్ణయించారు. ఎంగేజ్‌మెంట్ జరిగిన యువకుడితో ఆమెకు మనస్పర్థలు వచ్చినట్లు కొందరు చెబుతున్నారు. అయితే ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణం ఎఫ్ఎస్ఎల్‌లోనే తేలుతుంది" అని చెప్పారు. మరోవైపు ఆమె సోదరుడు మీడియాతో మాట్లాడుతూ.. "మా చెల్లి గత కొంతకాలంగా డిప్రెషన్‌లో ఉంది. చాలా సార్లు నచ్చజెప్పాం. మా పేరెంట్స్ కూడా కౌన్సిలింగ్ ఇచ్చారని" తెలిపారు.

**జరిగింది ఇది..:** ఖమ్మం మమతా కాలేజీలో పీజీ చదువుతున్న రచనా రెడ్డి (25).. ప్రస్తుతం బాచుపల్లిలోని మమతా కాలేజీలో ఇంటర్న్‌షిప్ చేస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఉంటున్నారు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ రింగ్ రోడ్డుపై కారులో రచనా అపస్మారక స్థితిలో ఉండటాన్ని సోమవారం స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.... ఘటనా స్థలికి చేరుకుని ఆమెను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మెడికో రచనా రెడ్డి తుది శ్వాస విడిచింది. ఆమె సూసైడ్‌కు పాల్పడిందని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు.

# కాళేశ్వరం.. స్వతంత్ర భారతంలో భారీ కుంభకోణం

**జయశంకర్ భూపాలపల్లి, మహదేవపూర్-న్యూస్‌టుడే:** స్వతంత్ర భారతదేశంలోనే భారీ కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి కట్టిన ఈ ప్రాజెక్టులో రూ.94 వేల కోట్లు ఖర్చు చేసి.. 98 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చారన్నారు. దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా పూర్తి కాలేదని, పూర్తి చేయాలంటే ఇంకా రూ.40 వేల కోట్లు అవసరమని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అక్టోబరు 21న కుంగిపోతే.. నేటికీ భారాస నేతలెవరూ రాలేదన్నారు. ఆనాడు చీఫ్ డిజైనర్‌గా, చీఫ్ ఇంజినీర్‌గా మారిన కేసీఆర్.. దీనిపై నోరు మెదపకపోవడం దురదృష్టకరమన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు కూడా మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం, నిర్వహణ సరిగ్గా లేదని తేల్చారని తెలిపారు. వర్షాకాలం ముందు, తర్వాత ఎప్పుడూ నిర్వహణ చేపట్టలేదని ఆరోపించారు. రూ.100 పనికి రూ.500 ఖర్చు చేశారన్నారు. దీనిపై క్రిమినల్ విచారణ చేపడతామని పేర్కొన్నారు.

### కేసీఆర్ సూచనతోనే మేడిగడ్డకు భాజపా ఎమ్మెల్యేలు రాలేదు: పొన్నం

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనతో.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సలహాతోనే భాజపా ఎమ్మెల్యేలు మేడిగడ్డకు రాలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. భాజపా కేవలం ఆరోపణలకే పరిమితమైందన్నారు. ఇదంతా లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు కోసం కాదని.. ఆ రెండు పార్టీల నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు.

### ప్రాజెక్టుతో రూ.లక్ష కోట్లు వృథా: శ్రీధర్‌బాబు

ప్రాజెక్టు వస్తే ప్రజలకు మేలు కలుగుతుందని భావించి.. మూడు బ్యారేజీలకు ఎంతోమంది రైతులు తమ భూములను, ఇళ్లను త్యాగం చేశారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల వారికి చుక్కనీరు రాకున్నా భూములిచ్చారని తెలిపారు. జయశంకర్ జిల్లాలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పదేళ్లు పక్కన పెట్టారని, దాన్ని పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ప్రాజెక్టును ఈ స్థితిలో చూడటం బాధాకరమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అవి మేడిగడ్డ పగుళ్లు కావని.. తెలంగాణ ప్రజల గుండె పగుళ్లని పేర్కొన్నారు. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులూ పనికిరావని అంటున్నారని పేర్కొన్నారు. మేడిగడ్డను నాణ్యతలోపంతో నిర్మించినవారిని, డిజైన్ చేసినవారిని జైళ్లలో పెట్టాలని డిమాండ్ చేశారు.

### కేసీఆర్ చెప్పినవన్నీ అసత్యాలే.. రాష్ట్ర మంత్రుల ధ్వజం

ఈనాడు, హైదరాబాద్: నల్గొండ సభలో కేసీఆర్ అన్నీ అసత్యాలే చెప్పారని మంత్రులు ధ్వజమెత్తారు. కేసీఆర్ వ్యాఖ్యలను ఖండించారు.

### పదేళ్లలో తెలంగాణకు అన్యాయం: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రెండు నెలల తర్వాత ఎట్టకేలకు ప్రజల ముందుకు వచ్చిన కేసీఆర్ నిజాలు మాట్లాడుతారని భావించాం. తన సహజ పద్ధతిలో అబద్ధాలే చెప్పారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో జరిగిన చర్చకు రాని కేసీఆర్‌ను పులి అంటారా? పిల్లి అంటారా? గతంలో ఎన్నడూలేనంతగా అన్యాయం, అవినీతి, దోపిడీ గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగింది. ఇప్పుడేమో ఏమీ ఎరుగనట్లు కేసీఆర్ నటిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా కాలేదు. అప్పుడే ఆరోపణలు చేస్తున్నారు.

### ప్రజల దృష్టిని మరల్చేందుకే: జూపల్లి కృష్ణారావు

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతోనే కేసీఆర్ ప్రజల దృష్టిని మరల్చేందుకే నల్గొండ సభ పేరుతో నాటకాలు ఆడారు. కృష్ణా పరీవాహక ప్రాంత ప్రజలకు అన్యాయం చేసిన మాట వాస్తవం కాదా? గత తొమ్మిదిన్నరేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతను గాలికి వదిలేసి హడావుడిగా నిర్మించి రూ.వేల కోట్ల ప్రజల సొమ్మును నీటిపాలు చేశారు.

### అసహనంతోనే కేసీఆర్ వ్యాఖ్యలు: తుమ్మల నాగేశ్వరరావు

నల్గొండ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనం. కృష్ణా జలాల అప్పగింతకు, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా విధ్వంసానికి మూలకారణమైన ఆయన రెండు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబట్టడం దారుణం. ఆయన తొందరపాటు వ్యాఖ్యలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు. ఇకనైనా ఆయన అసహనాన్ని మాని ఓపిక పట్టాలి. వాస్తవాలు తెలుసుకోవాలి.

# కాళేశ్వరంపై లేనిపోని ఆరోపణలు

**కాళేశ్వరం అంటే బ్యారేజీలు, రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌ల సమాహారం**

**మేడిగడ్డ వెళ్లిన సీఎం, ఎమ్మెల్యేలు దారిలో పచ్చటి పొలాలు చూడాలి**

**అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన హరీశ్**

**హైదరాబాద్:** ఒక బ్యారేజీలో ఒకటో రెండో పిల్లర్లు కుంగిపోతే దానిపై కాంగ్రెస్ నేతలు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు పీకుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం సమగ్ర స్వరూపం చాలా మందికి తెలియదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగం, 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం.. వీటన్నింటి సమాహారం కాళేశ్వరం అని వివరించారు. దీనిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో శాసనసభ్యులు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు.

**కాంగ్రెస్ ప్రాణహిత-చేవెళ్ల ఎందుకు కట్టలేదు?:** ఏదో జరిగిందని మేడిగడ్డ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దారిలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలని హరీశ్‌రావు హితవు పలికారు. కాళేశ్వరంతో ఏం చేశారని అడుగుతున్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలు.. రైతుల దగ్గరకు వెళ్లి అడగాలని సూచించారు. పక్క రాష్ట్రమైన కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయక సాగర్ చూసి అద్భుతం అని మెచ్చుకున్నారని, నేర్చుకున్నారని గుర్తు చేశారు. కేంద్రం, మహారాష్ట్ర, ఏపీలో నాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ప్రాణహిత - చేవెళ్ల ఎందుకు కట్టలేదని నిలదీశారు. మేము నీళ్ళు లేని ప్రాంతం నుంచి నీళ్ళు ఉన్నచోటకు ప్రాజెక్టును మార్చి కట్టి నీళ్ళు అందించామని, మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండింది అంటే ఆ జలాల వల్లే అనే విషయం తెలుసుకోవాలని అన్నారు.

### తప్పులు జరిగితే చర్యలు తీసుకోండి

మేము చేసిన పనుల్లో తప్పులు జరిగితే చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు అన్నారు. అదే సమ యంలో చేసిన పనులను ఆపకుండా పునరుద్ధ రణ పనులు చేపట్టాలని కోరారు. దురుద్దేశంతో ప్రాజెక్టు పునరుద్ధరణ చేయడం లేదని, మీ రు చేసే పనుల వల్ల రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చిందని, దీన్ని ప్రజలు క్షమించరని అన్నా రు. నల్లగొండలో బీఆర్ఎస్ సభ ఉందనే మేడి గడ్డ బ్యారేజీ టూర్ ప్రోగ్రాం పెట్టారని హరీశ్‌రా వు విమర్శించారు. మీ నీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించొద్దంటూ తాము నిద్ర లేపితే వారు లేచారని విమర్శించారు.




# దోపిడీకి కాళేశ్వరం బలి

(మొదటి పేజీ తరువాయి)

అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుంది. ఎన్నికల అధికారుల అనుమతితో నేను, రాహుల్‌గాంధీ, శ్రీధర్‌బాబు మేడిగడ్డను సందర్శించాం. పూర్తిగా చూసేందుకు నాడు మాకు సమయం సరిపోలేదు. బ్యారేజీని ఎవరూ చూడకుండా, తప్పిదాల్ని కప్పిపుచ్చుకునేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నాయని విజిలెన్స్ అధికారులతో మేం చేయించిన విచారణలో తేలింది. కేసీఆర్ ప్రభుత్వం మేడిగడ్డ అంచనా వ్యయాన్ని రూ. 1,800 కోట్ల నుంచి రూ. 4000 కోట్లకు పైగా పెంచింది. కాళేశ్వరం రీడిజైనింగ్, రూ.వేల కోట్ల అవినీతిపై బడ్జెట్ సమావేశాల్లో చర్చ అనగానే తమ బండారమంతా బయటపడుతుందని కేసీఆర్‌కు భయమైంది. ప్రజలముందు దోషిగా నిలబడాల్సి వస్తుందనే.. కాంగ్రెస్‌పై ఎదురుదాడికి నల్గొండలో సభ పెట్టారు. తప్పులన్నీ తాను చేసి కేసీఆర్ తానో సత్యహరిశ్చంద్రుడిని అన్నట్లు ఆ సభలో మాట్లాడారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చానని కోటి ఒకటోసారి అబద్ధం ఆడారు. రెండుసార్లు అవకాశమిస్తే.. పదేళ్లపాటు తెలంగాణను పీడించి దోచుకున్నారు' అంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు.

### మీ అబద్ధాలను జనం నమ్మరు

'శాసనసభకు రమ్మన్నా కేసీఆర్ రాలేదు. కాలు విరిగిందని సాకు చెప్పారు. సానుభూతి పొందేందుకే నల్గొండ సభకు వెళ్లారు. కాళేశ్వరానికి ఆహ్వానించినా రాకపోగా ఆరోపణలు చేయడం దిగజారుడు రాజకీయమే. అసెంబ్లీలో ఉత్తమ్ ప్రవేశపెట్టిన తీర్మానం సరిగా లేదన్నారు.. మీ అల్లుడు, సాగునీటిశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు ఆ తీర్మానానికి సంపూర్ణ మద్దతు పలికిన విషయం మీకు తెలియదా? అడిగితే సలహాలు ఇస్తానంటున్నారు.. అవినీతిలో మీ భాగస్వామ్యం లేకపోతే అసెంబ్లీకి ఎందుకు రాలేదు? కేఆర్ఎంబీపై చర్చకు ఎందుకు హాజరుకాలేదు? అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలన్న విషయాన్ని సభకు వచ్చి చెప్పాలి. నల్గొండలో సభ పెట్టి దిక్కుమాలిన మాటలు మాట్లాడతారా? బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేయాలని చూస్తున్నారా? మా ప్రభుత్వాన్ని వెంటాడతారా? మీరు చేసిన పనులకు అసలు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా దక్కొద్దు. కుర్చీ పోగానే మీకు ఫ్లోరైడ్ గుర్తుకొచ్చింది. ఇక మీ అబద్ధాలను నమ్మేందుకు తెలంగాణ సమాజం సిద్ధంగా లేదు' అంటూ రేవంత్ దుయ్యబట్టారు.

### ఓట్ల కోసమే కేసీఆర్ ఎత్తుగడ

'ఎల్అండ్‌టీ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టాలా.. వద్దా? కాళేశ్వరంపై భారాస వైఖరేమిటి? కేసీఆర్, హరీశ్ చెప్పాలి. కాలు విరిగినా, కట్టె పట్టుకుని వచ్చానని కేసీఆర్ అంటున్నారు. కుర్చీ పోయినందుకే నల్గొండ సభకు వెళ్లారు. ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని 36 అసెంబ్లీ స్థానాల్లో భారాసకు వచ్చినవి నాలుగే. లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల కోసం కేసీఆర్ ఎత్తుగడలు వేస్తున్నారు. నల్గొండలో జనం దొరక్కపోతే కల్వకుర్తి నుంచి బస్సుల్లో రప్పించుకున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత కాళేశ్వరం వెళతామని అంటున్నారు. కేసీఆర్ కాళేశ్వరం కాదు.. కాశీకి వెళ్లి బిచ్చం ఎత్తుకోవాలి' అని సీఎం దుయ్యబట్టారు. కేసీఆర్ కుట్రలు, కుతంత్రాల్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజలు, కవులు, కళాకారులపై ఉందన్నారు.

### భాజపా వైఖరేంటో చెప్పాలి

'మేడిగడ్డకు అన్ని పార్టీల్ని ఆహ్వానించాం. కేసీఆర్ అవినీతిని తేల్చే సమయంలో వారి (భారాస) చీకటిమిత్రులైన భాజపా వాళ్లు రాలేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. మీరిద్దరూ (భాజపా, భారాస) కలిసే ఒకే విధానంతో ఉన్నారా? కేసీఆర్ అవినీతిని కాపాడటమా? చర్యలు తీసుకోవడమా? మేడిగడ్డలో భారాస అవినీతిని సమర్థిస్తున్నారా? భాజపా వైఖరేంటో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించాలని హైకోర్టుకు ఇప్పటికే విజ్ఞప్తి చేశాం. న్యాయస్థానాలపై భాజపా నేతలకు నమ్మకం లేదా? పదేళ్లలో గత ప్రభుత్వంపై ఏ కేసులోనూ సీబీఐ, ఈడీ, ఐటీ విచారణ చేయలేదెందుకు? వరంగల్ వరకు వచ్చిన కిషన్‌రెడ్డి మేడిగడ్డకు ఎందుకు రాలేదు?' అని ప్రశ్నించారు. సీబీఐ విచారణ జరిపించి కేసీఆర్‌ను రక్షించాలని భాజపా వాళ్లు కోరుకుంటున్నారని ఆరోపించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీల విషయంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీకి లేఖ రాస్తామని సీఎం స్పష్టం చేశారు. ఎల్అండ్‌టీపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మేడిగడ్డ పునర్నిర్మాణంపై సాంకేతిక నిపుణుల సూచనల ప్రకారం ముందుకు వెళతామని.. హడావిడిగా నిర్ణయాలు తీసుకోబోమని తెలిపారు. విచారణలో అవినీతి, నిధుల దుర్వినియోగం తేలితే.. బాధ్యులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగిస్తామని స్పష్టం చేశారు. 'రూ.1.40 లక్షల కోట్ల అంచనాతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు 93,870 కోట్లు ఖర్చు చేశారు. ప్రతిపాదిత 19.16 లక్షల ఎకరాల ఆయకట్టులో 98 వేల ఎకరాలకే నీరిచ్చారు. పరిస్థితి ఇలా ఉంటే కేసీఆర్ ఇదో బ్రహ్మాండమైన ప్రాజెక్టు అని, కోటి ఎకరాలకు నీరిచ్చామని ప్రచారం చేసుకున్నారు. తనకు అనుగుణంగా పీపీటీ రూపొందించుకుని అవాస్తవాలు చొప్పించాలని ప్రయత్నించారు. కేసీఆర్ చెప్పింది ఏటా 180 టీఎంసీలు.. అయిదేళ్లలో వచ్చింది 162 టీఎంసీలే. బ్యారేజీ నిర్వహణ కాలం తీరకముందే లయబిలిటీ పీరియడ్ పూర్తయిందంటూ నిర్మాణ సంస్థకు నాటి ఈఎన్సీ నల్ల వెంకటేశ్వర్లు లేఖ ఇచ్చేశారు. అందుకే విజిలెన్స్ రిపోర్టు ఆధారంగా సస్పెన్షన్ వేటు వేశాం' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

### నాణ్యత లోపాలకు ఈ పగుళ్లే సాక్ష్యం

**ప్రజాప్రతినిధులకు వివరించిన సీఎం**

'ఇదే మేడిగడ్డ బ్యారేజీ పిల్లరు 20. గత ఏడాది అక్టోబరులో ఒక్కసారిగా భూమిలోకి కుంగిపోయింది. ఇది క్రెస్టు గేటు. పిల్లరుకు, గేటుకు మధ్య భారీ పగుళ్లు వచ్చాయి. రూ.వేల కోట్లతో నిర్మించిన ఇంత పెద్ద ప్రాజెక్టు.. మూడునాళ్లకే కుప్పకూలింది. నాణ్యత, డిజైన్ లోపాలతోపాటు నిర్వహణ లేక బ్యారేజీ మొత్తం పనికిరాకుండా పోయింది' అంటూ అధికార, విపక్ష ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వివరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ మేడిగడ్డ బ్యారేజీ పై భాగం, నది లోపలి భాగంలోని క్రెస్టు గేట్లు, రాఫ్టలను నిశితంగా పరిశీలించారు. 19-20 పిల్లర్ల మధ్య క్రెస్టు గేటు సమీపానికి చేరుకుని కాంక్రీట్ పగుళ్లు, గేటు కింది భాగంలో ఉన్న రాఫ్ట్‌పై ఏర్పడిన నెర్రెలను ఎమ్మెల్యేలకు వివరించారు.



# నా కట్టె కాలేవరకు కొట్లాడుతా

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం ఎన్నికలకు నాలుగైదు నెలల ముందు ట్రైబ్యునల్ వేసింది. ట్రైబ్యునల్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వం వాదనలు వినిపించి హక్కులను కాపాడాలి. కానీ, ప్రజలపై ప్రేమ లేని ఈ ప్రభుత్వం భద్రప్పలా ప్రాజెక్టులను కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి అప్పజెప్పింది. బోర్డు చేతికి ప్రాజెక్టులు వెళ్తే తాగునీటికి అడుక్కోవాల్సిన దుస్థితి వస్తుంది. గతంలోనూ ప్రాజెక్టులను అప్పగించాలని కేంద్రం నన్ను బెదిరించింది. అయినా నేను వినలేదు. మోటార్లకు మీటర్లు పెట్టాలని, లేదంటే రూ.25 వేల కోట్లు ఇవ్వబోమని గతంలో ప్రధాని మోదీ చెప్పినా మీటర్లు పెట్టలేదు.

### నదీ జలాలపై కాంగ్రెస్ నేతలకు అవగాహన లేదు..

గోదావరి ఉపనది అయిన ప్రాణహితలో ఇప్పటికీ 5 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉంది. వీటిని ఎత్తిపోసి మిడ్ మానేరు, లోయర్ మానేరు నింపాలి. రైతులకు నీళ్లివ్వాలి. పాలమూరు, సీతారామ ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయాలి. మేడిగడ్డకు వెళ్లి ఏం చేస్తారు? అక్కడ కాఫర్ డ్యాం కట్టి సైతం నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. కేసీఆర్‌ను, గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారు తప్ప.. రైతుల పొలాలకు నీళ్లివ్వడం లేదు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదు. మూడు బ్యారేజీలు, 200 కి.మీ. టన్నెల్, 1,500 కి.మీ. కాలువలు, 19 విద్యుత్ ఉపకేంద్రాలు, 20 రిజర్వాయర్లు. మేడిగడ్డ రెండు-మూడు పిల్లర్లు కుంగిపోయాయి. గతంలో సాగర్, కడెం, మూసీ గేట్లు కుంగలేదా? మీకు(కాంగ్రెస్ వారికి) నదీ జలాలపై అవగాహన లేదు. అడిగితే.. మేం అవగాహన కల్పిస్తాం. సీఎం, మంత్రులు ప్రేలాపనలు మాని.. దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి. ఇటీవల కేంద్ర జలవనరుల శాఖ మంత్రి వద్దకు భారాస పార్లమెంటరీ బృందం వెళ్తే.. రాష్ట్ర ప్రభుత్వమే కేఆర్ఎంబీకి ఇచ్చేలా ఒప్పందం చేసుకుందని, ఇప్పుడు మీరు వద్దంటే ఎలాగని కుండబద్దలు కొట్టారు.

### అసెంబ్లీ తీర్మానం సరిగా లేదు

ఉమ్మడి రాష్ట్రంలోనే బాగుండేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ అంటున్నారు. అప్పుడే బాగుంటే తెలంగాణ ఉద్యమం ఎందుకు జరిగింది? నల్గొండ జిల్లాకే చెందిన శ్రీకాంతాచారి ఎందుకు మరణించారు? మంత్రులు సోయి తప్పి మాట్లాడొద్దు. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించారని తెలిసి హరీశ్‌రావు అసెంబ్లీలో నిలదీస్తే.. నాలుగైదు రోజులు అబద్ధాలు చెప్పారు. బడ్జెట్‌పై చర్చను పక్కనబెట్టి తీర్మానం ప్రవేశపెట్టారు. దాన్నీ సరిగా పెట్టలేదు. అందులో తాగు, సాగునీరు అని పేర్కొన్నారు తప్ప విద్యుదుత్పత్తిని మరిచారు.

### కరెంటు, నీళ్లపై నిలదీస్తాం

4 వేల మెగావాట్ల యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో 90 శాతం, రామగుండం ఎన్‌టీపీసీ పనులు పూర్తయ్యాయి. గతంలో కంటే 5,600 మెగావాట్ల విద్యుత్ ఎక్కువగా ఉన్నా నిరంతర సరఫరా ఎందుకు చేయడం లేదు? కేసీఆర్ ప్రభుత్వం పోగానే కరెంటు ఎలా బందవుతుంది? కరెంటు కోతలు ఇప్పుడే ఇలా ఉంటే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో నిరంతర విద్యుత్ ఎలా ఇస్తారు? చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అసెంబ్లీలోనే జనరేటర్ పెట్టారు. ఈ సభతోనే మేం ఆగిపోం. కరెంటు, నీళ్లపై ఎక్కడికక్కడ నిలదీస్తాం. రైతుబంధు సైతం చాలావరకు రాలేదు. దీనిపై ప్రశ్నించిన రైతులను తిడుతున్నారు. కేసీఆర్‌ను అడ్డుకుంటామని అంటున్నారు. అడ్డుకుంటే భారాస కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. కేసీఆర్‌ను చంపుతారా? వరికి మద్దతు ధర వస్తే బోనస్ ఇవ్వమని అంటున్నారు. హామీలపై తప్పించుకుంటామంటే ఊరుకోం. రెండింతల వేగంతో మళ్లీ అధికారంలోకి వస్తాం. ఎవరూ భయపడవద్దు. ఇది మునుపటి తెలంగాణ కాదు. టైగర్ తెలంగాణ. ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తాం.

### నల్గొండలో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టాం

24 ఏళ్లు రాష్ట్రం అంతటా పక్షిలాగా తిరిగి నీళ్లు లేకుంటే బతుకులేదని చెప్తూ వస్తున్నాను. మునుగోడు, దేవరకొండ లాంటి ప్రాంతాల్లో ఫ్లోరైడ్‌తో 1.50 లక్షల మంది నడుములు వంగినా.. అప్పుడు ఎవరూ రాలేదు. కొంతమంది ఉద్యమకారులు ఫ్లోరైడ్ బాధితులను ప్రధాని ఎదుట బల్లపై పడుకోబెట్టి దుస్థితిని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. నల్గొండలో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టిందే భారాస ప్రభుత్వం. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇచ్చిన తర్వాతే ఇక్కడ ఫ్లోరైడ్ కేసులు జీరోగా నమోదయ్యాయి. భగీరథతో మన బాధలన్నీ పోయాయి. మనల్ని మనం కాపాడుకోకపోతే మన రక్షణకు ఎవరూ రారు" అని కేసీఆర్ అన్నారు. సభలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి మాట్లాడారు. కాలినొప్పి కారణంగా సభలో కేసీఆర్ కూర్చొనే ప్రసంగించారు. సుమారు 50 నిమిషాలపాటు ఆయన మాట్లాడారు.

### కాంగ్రెస్ నిరసనలు

కేసీఆర్ సభకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నల్గొండ పట్టణంలోని గడియారం చౌరస్తాలో ఖాళీ కుర్చీలో కేసీఆర్ ఫొటో పెట్టి నిరసన తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సుల్లో నల్గొండకు వచ్చిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇంట్లో భోజనం చేశారు. అనంతరం సభకు వెళ్తుండగా.. వారు ప్రయాణిస్తున్న బస్సుపై కొంతమంది ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేశారు. నల్లచొక్కాలు ధరించిన కొందరు.. బస్సును అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

# ఐఐటి జేఈఈ మెయిన్స్ జాతీయ స్థాయిలో వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వంశీధర్



మణికొండ ఫిబ్రవరి 13( వాయిస్ టుడే ):-ఐఐటి జేఈఈ మెయిన్స్, జాతీయ స్థాయిలో మణికొండలోని వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం. గండిపేట మండలంలోని వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఐఐటి జేఈఈ,లో ప్రభంజనం సృష్టించారు. ఈ మేరకు కళాశాల డైరెక్టర్లు జగన్మోహన్ రావు, డాక్టర్,ఎన్.శ్రీనివాసరావు కె.వి.సుబ్బారావు, ఎన్.వంశీధర్, విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఐఐటి జేఈఈ మెయిన్స్, మాథ్స్,లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన రాజా హర్షిత్ రెడ్డి అభినందించి బహుమతిని ప్రధానం చేశారు. 50 మందికి పైగా 90 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఉన్నారని చెప్పారు.

2019వ సంవత్సరంలో వ్యాలి ఓక్ జూనియర్ కళాశాలను స్థాపించి 143 విద్యార్థులతో కళాశాలను ప్రారంభించడం జరిగిందని గత నాలుగు సంవత్సరాల్లో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చడం జరిగిందని తెలిపారు. 2024 సంవత్సరానికి 400 మంది విద్యార్థులతో ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం కళాశాలను నడిపించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఐఐటి జేఈఈ మెయిన్స్, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులను ప్రదానం చేశారు. గండిపేట మండలంలోని అప్ప జంక్షన్, మణికొండ, హబ్సిగూడ లో బ్రాంచ్ లు కలవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ రాచెరువు వద్ద ప్రభుత్వ భూమిని కాపాడండి

### మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి వినతిపత్రం అందజేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష కమిటీ నాయకులు



వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 13 మేడిపల్లి : మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ రా చెరువు కింద సర్వే నంబర్ 262 లో గల 2 ఎకరాలను ఒక స్థానిక నాయకుడు,కొందరు కలిసి సర్వే నంబర్ 262 కు భై నంబర్లు వేసి అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకుని ప్లాట్స్ చేసి నిర్మాణాలు చేపట్టి కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ సొమ్ము కోళ్లగొడుతున్నారని, అక్రమంగా నిర్మణాలు చేపదుతూన్నారని, గతంలో ఈ స్థలం ప్రభుత్వానిది అని రెవెన్యూ అధికారులు పెట్టిన బోర్డులు తొలగించి అక్రమంగా నిర్మాణలు చేపడుతున్నారని వెంటనే సంబంధిత బాద్యులపై చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష కమిటీ నాయకులు కోరుతున్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం నుండి చలో నల్గొండకు బయలుదేరిన ఉప్పల్ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజు నల్లగొండలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బస్సు లో బయలుదేరినారు. వారితో పాటుగా పార్టీ బృందం,డివిజన్ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు ,డివిజన్ ప్రెసిడెంట్లు,నాయకులు, నాయకురాలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉప్పల్‌లో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లో సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మంగళవారం కాళేశ్వరం టూర్ కు ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి బయలు దేరారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల్ల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్లో ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్కల మోహన్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## శివాజీ జయంతి వేడుకలు సందర్భంగా సమావేశాలు



జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 13( వాయిస్ టుడే) బోరబండ లోని శ్రీ సాయిబాబా మందిరంలో రాబోయే 19 తారీఖు నాడు శివాజీ జయంతి వేడుకల సంబంధించిన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది..ఈ సమావేశంలో తీసుకుని నిర్ణయాలు మోతి నగర్ చౌరస్తాలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై పూలమాల సమర్పించి అక్కడ నుండి శోభాయాత్ర ప్రారంభమై బోరబండ బస్టాండ్ వరకు ముగిస్తామన్నారు ఆ తర్వాత అక్కడ సభా స్థలం ఏర్పాటు చేయబడుతుంది ఆ స్థలంలో సభకు సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రారంభం అవుతుంది ఈ సమావేశానికి శివాజీ సమావేశానికి కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి జాతీయ సాహిత్య అకాడమీ మెంబర్ కసిరెడ్డి వెంకటరెడ్డి బిజెపి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు ముఖ్య అతిథిగా విచ్చేస్తారు మరియు హనుమాన్ సినిమా హీరో తేజ సజ్జ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు లంకాల దీపక్ రెడ్డి కొత్త వెంకటేష్ కృష్ణమోహన్ దర్శన్ నాగేష్ జనార్ధన్ గ శ్రీనివాస్ మధు శరణ్ రెడ్డి అన్నపూర్ణ రాజేశ్వరి మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది .



## “ఛలో నల్లగొండ” కెసిఆర్ భారీ బహిరంగ సభకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళిన కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ శ్రేణులు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 13) : కాంగ్రెస్ అనుభవ రాహిత్యంతో సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణ ప్రాంతం నేడు ఎడారిగా మారే పరిస్థితి నెలకొందని, తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడాలంటూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన “ఛలో నల్గొండ” భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 8 డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి - దుండిగల్ మున్సిపాలిటీ ల నుంచి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, దుండిగల్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల భూమిని కాపాడండి సార్.. దొంగలు దోచుకుంటున్నారు

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాజీ పి .ఎ.. టిఆర్ఎస్ నాయకుడు సుబ్బరాజుతో తనకు ప్రాణాన్ని ఉందని వడ్డెర సంఘం నాయకుడు ముద్రంగుల ఎల్లయ్య ఆరోపించారు ..మంగళవారం ఆయన మాట్లాడుతూ రహమత్ నగర్ లో ఉన్న క్వారీ స్థలంలో భూఅక్రమణ చేస్తూ 58జిఓ కింద దొంగ పత్రాలను సృష్టించి ప్రజలను ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు ఆయనపై బొరబండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని ఎల్లయ్య తెలిపారు అతనిపై బోరబండలో చీటింగ్ కేసు పెట్టకుండా ఏదో బెదిరించినట్టుగా కేసు పెట్టిన ఇనిస్పెక్టర్ గారిని కోరేది ఒక్కటే డూప్లికేట్ పత్రాలు సృష్టించిన అతనిపై చర్యలు తీసుకోవాలని 420 కేస్ బుక్ చేయాలని తెలియజేస్తున్నామని అన్నారు.



## రా చెరువును పరిశీలించిన కలెక్టర్ గౌతమ్ పొత్రు,కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి..

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 13 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా -మల్కాజ్గిరి కలెక్టర్ గౌతమ్ పొత్రు బోడుప్పల్ లో క్షేత్ర స్థాయి పర్యటన చేసారు. ఇట్టి పర్యటనలో భాగముగా మొదటగా హుడా లక్ష్మి నగర్ పార్క్ సందర్శించి ఏర్పాట్లను ను పరిశీలించారు. అనంతరం వెజ్ & నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణమును పరిశీలించారు.తదుపరి డంపింగ్ యార్డ్ ( సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్క్) సందర్శించి చెత్త సేకరణ మరియు చెత్త జవహర్ నగర్ కు తరలించుటకు అనుసరిస్తున్న విధానమును అడిగి తెలుసుకొన్నారు. చివరగా రా చెరువును పరిశీలించారు. ఇట్టి క్షేత్ర పర్యటనలో నగర పాలక కమీషనర్ వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేంద్ర బాబు, డి. ఇ. ఇ లు బాల మురళి, శారద, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, మేడిపల్లి తహసీల్దార్ హసీనా, ఆర్. ఐ సునీత, నాగవల్లి, సర్వేయర్ రూప మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## (లాంగ్ డ్రైవ్) కార్స్ యజమాన్యం సిబ్బందిని కిడ్నప్ చేసి దాస్టికం

### కిడ్నాపర్లు సోమవారం విడిచి పెట్టడంతో మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితులు పిర్యాదు...

### కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాం...సీఐ గోవింద రెడ్డి...

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 13 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అమానుషం, ఓ కంపెనీ యాజమాన్యం అదే సిబ్బంది మహిళలను, యువకులను బంధించి వారిపై దాడి చేసిన సంఘటన మేడ్చెల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లిలో లాంగ్ డ్రైవ్ కార్స్ కంపనీకి చెందిన యాజమాన్యం అందులోనే పనిచేసే తమపై గత ఆదివారం సాయంత్రం కిడ్నప్ చేసి ఆఫీస్‌లో బంధించి దారుణంగా దాడి చేసి హింసించారని, దాడి చేసిన వారు యజమాని కొప్పుల హరిదీప్ రెడ్డి, హెచ్ అర్. సాయి ప్రసన్న, అనూష, పూజ, మహేష్, రాజా, ముత్తు, వంశీ, సాయి, కుమార్, హలీం, హరి లు తమపై దాడి చేసారని, సోమవారం సాయంత్రం మహిళలు, రాత్రి యువకులను నిందితులు బెదిరించి వదిలి పెట్టారని మేడిపల్లి పోలీసు స్టేషనకు చేరుకొని పిర్యాదు చేసామని బాధితులు బాధితులు రిషిత(19), మధుమిత (23), సాయి తరన్ (23), ఓబెదు (23), నితిన్ (23), యోగి (23) లు తెలిపారు. వెంటనే స్పందించలేదని అందులో ఓ గిరిజన మహిళా ఉండటంతో కుల సంఘ నాయకులు, బాధితుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషనకు చేరుకొని పోలీస్ స్టేషన్ ముందు బేటాయించి నిరసన వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసారని, తక్షణమే తమకు న్యాయం చేసి నిందుతులను అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాదితులు, కుల సంఘ నాయకులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున్న ఆందోళనకు దిగుతమని హెచ్చరించారు.

**సీఐ గోవింద రెడ్డి వివరణ :** ముందుగానే కేసు నమోదు చేశామని, తరవాత గిరిజన మహిళా పిర్యాదుతో ఎస్సీ ఎస్ టి కేసు కూడా నిందుతులపై నమోదు చేశామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.



## పిర్జాదిగూడ డంపింగ్ యార్డ్ సందర్శన

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 13 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధికరణ పార్క్‌ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోర్తు I.A.S, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ నగర పరిధిలో తడి, పొడి, హానికరక చెత్తను ఇండ్ల వద్దనే వేరు చేసి సేకరించడంతో పాటు సేకరించిన చెత్తను తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువును, పొడి చెత్త ను రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగించే విదానాన్ని కలెక్టర్ కు వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బ్రికెట్, స్వీబింగ్ మిషన్ల విధానం ఇతర మున్సిపాలిటీలు కూడా ఆనుసరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో MRO హసీన,మేనేజర్ జ్యోతి, AE బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి సిసి రోడ్డు మరమ్మత్తుల పరిశీలన



వాయిస్ టుడే న్యూస్, పిబ్రవరి 13 మేడిపల్లి : మంగళవారం రోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో భీంరెడ్డి నగర్ మరియు IICT మరియు వివిధ కాలనీ రోడ్ మరమ్మతులను పరిశీలిస్తున్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5th డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 14 ఫిబ్రవరి, 2024

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని "కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ "వాలంటరీ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ



అంబర్పెట్ ( వాయిస్ టూ డే): రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంఘీభావంగా అంబర్పేట్‌లో "కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ "వాలంటరీ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అస్పరెంట్.. సీనియర్ నాయకులు సి. ఏ .వేణుగోపాల్ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో కేంద్రంలో 304 సీట్లతోని గెలువబోతున్నామని ఆయన తెలిపారు. గత బీజేపీ ప్రభుత్వం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో విఫలం కావడంతో మతాన్ని ,రామాలయాన్ని అడ్డుపెట్టుకొని గెలిచే ప్రయత్నం చేస్తుందని, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు,వర్కింగ్ ప్రొఫెషనల్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 13) : 126 – జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం నందు జరుగుతున్న జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యేలు కేపీ.వివేకానంద, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ భద్రారెడ్డి పరిశీలించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రాంతంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మహిమలు అపురూపమని గత 53 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న జాతరను ఈ యేడు కూడా ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాబు గౌడ్, వెంకటేష్, మనోజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, సయ్యద్ సాజిద్, నర్సింగ్, పాపులు గౌడ్, గిరిబాబు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, కమిటీ సభ్యులు పాపిరెడ్డి, రేగురి ప్రవీణ్ కుమార్ గుప్త, సమ్మయ్య యాదవ్, బండ అనిత మహేష్, మహేష్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**– మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసిద్దిన్**




జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే ):- బోరబండ డివిజన్లోని పర్యటించిన కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ప్రజలతో కలిసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని,పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని బాబా ఫసియుద్దీన్ అన్నారు . బోరబండ లోని పలు బస్తీలలో ప్రజలతో కలిసి 6 గ్యారెంటీలో భాగంగా గృహజ్యోతి పథకంలో పేదలకు 2 00 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇచ్చే భాగంలో సోమవారం రోజున బొరబండ కార్పొరేటర్ ప్రజలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాల గురించి నిరుపేదలకు. అర్హులందరికీ ఉచిత కరెంటు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ నరసింహ ఎజాస్ ఇతరులు పాల్గొన్నారు

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 13) : నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్. ఈ సత్యనారాయణ తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్ ఎమ్ సి ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, కావాల్సిన నిధులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. భాగంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్ లు, పార్క్ ల అభివృద్ధి, ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్లు, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు, వాటి తొలగింపు, లేక్ డెవలప్మెంట్, ఫుట్ పాత్ ల పై అక్రమ షాపులు, ఇతర బండ్ల తొలగింపు, ప్లాస్టిక్ కవర్ల నిషేదం తగు చర్యలు, వంటి విషయాలపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాత అనుమతులే.. నిర్మాణాలు కొత్తవి..!



**– పరిపాటిగా కొనసాగుతున్న నిర్మాణాలు?**

**– పంచాయతీ అనుమతులకే అధికారుల ఓటు?**

**– అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా?**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 13) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపల్ పరిధిలో కాలం చెల్లిన పంచాయితీ అనుమతుల హావా జోరుగా కొనసాగుతుంది. మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసినా కాలం చెల్లిన అక్రమ నిర్మాణాలు వెలుగుచూస్తున్నాయి. జిహెచ్ఎంసి నగర శివారు ప్రాంతం దుండిగల్ పంచాయితీ నుండి దుండిగల్ మున్సిపాలిటీగా ఏర్పడి సుమారు 6 ఏండ్లు కావస్తున్నా... ఇంకా పంచాయితీ అనుమతులతోనే నిర్మాణాలు చేపడుతూన్న అధికారులు వాటిని చూసి చూడనట్టు వదిలేయడంతో అంతరార్థం ఏంటని స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పంచాయితీ అనుమతులు పొందిన వాటి గడువు 2 ఏండ్లు ఉంటాయి అని అధికారులు మర్చిపోయేరేమో లేదా అధికారులకు ఆ విషయం తెలియదేమో అని కొందరు అపహస్యలాడుతున్నరు. ఇందుకు తగ్గట్టుగానే మల్లంపేట్ లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు నిదర్శంగా నిలుస్తున్నాయి. పంచాయితీ అనుమతితో ఓ భవన నిర్మాణ సంస్థ అక్రమంగా సెల్లార్లు తవ్వి, పలు చోట్ల బహుళ అంతస్థుల నిర్మాణం చేపడుతుంటే అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అదే గ్రామానికి చెందిన ప్రణీత్ వెంచర్ లో కూడా ఇంకా పంచాయితీ అనుమతులతో వెలుస్తున్న అక్రమ నిర్మణాలను చూసి అధికారుల పనితీరుని తీవ్రంగా విమర్శిస్తున్న, తమకు పట్టనట్టుగా అధికారులు వ్యవహరించడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. అక్రమ నిర్మాణ యజమానులు కూడా చాలా పకడ్బందీగా, తెలివైన ప్రణాళికతో నిర్మాణాలు చేపట్టే విధంగా అధికారుల నుండి అక్రమార్కులకు సలహాలు ఇస్తున్నారు అనే వాదన కూడా గట్టిగానే వినిపిస్తుంది. ముందుగా బయటి భాగం పూర్తి చేసి రంగులు వేస్తే అంతే ఇంకా అక్రమం.. సక్రమంగా మారిపోతుంది. బహుశా! నిర్మాణం పూర్తి అయ్యింది ఇంకా ఎవ్వరూ అడగరు అనేమో..? ఇలా అతితెలివి ప్రదర్శిస్తున్నారు నిర్మాణదారులు. అయితే ఇది అంతా అధికారుల కనుసన్నులోనే జరుగుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

**పరిపాటిగా కొనసాగుతున్న ఆనవాయితీ....**

గ్రామపంచాయితీ నుండి మున్సిపాలిటీగా మారి ఏండ్లు గడుస్తున్న ఇంకా గ్రామ పంచాయితీ అనుమతులనే పరిపాటిగా అనుసరిస్తూ భవన నిర్మాణాలను చేపడుతున్న అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. అస్సలు ఇందుకేనా మున్సిపల్ చట్టం ప్రవేశపెట్టింది?, ఆనవాయితీగా ఆచరిస్తున్న పంచాయితీ అనుమతులు ఉండగా, కొత్తగా ఈ మున్సిపల్ చట్టం ఎందుకనే తీరుగా అక్రమ నిర్మాణాదారులు అక్రమాలు చేపడుతూ.. ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్న చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానిక ప్రజానీకం అధికారులను ప్రశినిస్తుంది.

**పంచాయతీ అనుమతులకే అధికారుల ఓటు....**

అక్రమార్కుల కాసుల కక్కుర్తికి మున్సిపల్ చట్టం ఏర్పడిన తరువాత కూడా మున్సిపల్ అనుమతుల కంటే పంచాయతీ అనుమాతులకే అధికంగా వసూలు చేసుకొని అక్రమ కట్టడాలను చూసి చూడనట్టు వదిలేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇదే అదునుగా భావించి అక్రమ నిర్మాణదారులు కూడా రెచ్చిపోతున్నారు.

**అక్రమ నిర్మాణాలు వెలవడమే... కుల్పాడలు ఊండవ?**

మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా కానీ, అధికారులు వాటిని నియంత్రించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని వెలిసిన అక్రమ నిర్మణాలను చూస్తే చాలు అని, అలా... అక్రమాలు వెలవడమే కానీ నియంత్రించడం, చర్యలు తీసుకోవడం ఇక్కడి అధికారులకి తెలియదని స్థానికంగా చేర్చుకుంటున్నరు.





## బోయిన్పల్లిలో ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట



కంటోన్మెంట్, (వాయిస్ టుడే ప్రతినిధి) బోయినపల్లి బాపూజీనగర్ లోని ముత్యాలమ్మ దేవాలయం పునః నిర్మాణం జరిగింది ఈ నేపథ్యం లో ఆలయ పునః ప్రారంభం , ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యాక్రమలు మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణం లో సికింద్రాబాద్ మహంకాళి ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ వేణుమాదవ శర్మ వేద పండితుల బృందం చేతులమీదుగా అలయ ఛైర్మెన్ జంపన్న ప్రతాప్ , ఆలయ ప్రసిడెంట్ దుర్గయ్య ల అద్వర్యం లో భక్తి శ్రద్ధ లతో అంగరంగ వైభవంగా నిరవహిస్తున్నారు , ఈ క్రమమం లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఆలయ ప్రాంగణం లో అలయ శిఖర కలశ స్థాపన, హెూమాలు , అమ్మవారికి అభిషేకాలు , ద్వారా పూజ , మంగళహారతి అగ్ని ప్రతిష్ట కార్యక్రమ లు నిర్వహించారు , ఈ కార్యాక్రమాని తిలకించింద నికి బోయినపల్లి ప్రాంతానికి చెందిన భక్తులు పెద సంఖ్యలో ఫల్గుణి కార్యక్రమాలను తిలకించి అభిషేక పూజలో పాల్గున్నారు , నేడు అనగా బుధవారం ఆలయం లో ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం , అమ్మవారికి బోనాల సమర్పణ , యంత్ర ప్రతిష్ట , బలిహారం , పూర్ణాహుతి , అలంకారన కార్యక్రమాలు నిరవహించడం జరుగుతున్నదని భక్తులందరూ పెద్ద సంఖ్యలో ఫల్గుణి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించలని వేదపాదింతుడు వేణు మాధవ శర్మ తెలిపారు అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిరవహిస్తుంట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్పల్లి : ఫిబ్రవరి 13(వాయిస్ టుడే) జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం 53వ కల్యాణోత్సవం సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారిని దర్శించుకునారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ని దేవాలయ ధర్మకర్త గుజ్జల పాపిరెడ్డి ఇతర దేవాదాయ కమిటీ సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో కార్యక్రమంలో గుజ్జల పాపిరెడ్డి, కే నరేందర్ రెడ్డి,రొండ్ల మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి,గణేష్,బుచ్చిరెడ్డి, వీరారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటరెడ్డి మరియు ఇతర కమిటీ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నాకు ప్రాణహాని ఉంది చంపేస్తానని బెదిరించిన టిఆర్ఎస్ నాయకుడు సుబ్బరాజు

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ) జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాజీ పి .ఎ.. టిఆర్ఎస్ నాయకుడు సుబ్బరాజుతో తనకు ప్రాణాన్ని ఉందని వడ్డెర సంఘం నాయకుడు ముద్రంగుల ఎల్లయ్య ఆరోపించారు ..మంగళవారం ఆయన మాట్లాడుతూ రహమత్ నగర్ డివిజన్ ఎస్పిఆర్ హిల్స్ లో ఉన్న క్వారీ స్థలంలో భూఅక్రమణ చేస్తూ 58జిఓ కింద దొంగ పత్రాలను సృష్టించి ప్రజలను ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు ఆయనపై బొరబండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని ఎల్లయ్య తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం

**అర్హులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేయాలి: కలెక్టర్ శశాంక.**

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) అర్హులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేయాలనీ జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023 - 2024 సంవత్సరపు జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రుణాలను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు.

పీఎం విశ్వకర్మ యోజన పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు యూనిట్లను మంజూరు చేయాలన్నారు.




అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలు రూపొందించి నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు.

స్వయం సహాయక సంఘాల రుణ పరిమితిని పెంచాలని, ఇచ్చిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బ్యాంకులు వార్షిక సంవత్సరం ముగిసే లోగా వారి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. రైతులకు పంట, అనుబంధ రుణాలతో పాటు, డైరీ, పౌల్ట్రీ, తదితర యూనిట్లను మంజూరు చేయడం ద్వారా రైతులకు రెండు రకాల ఆర్థిక ప్రగతి పెరుగుతుందని అన్నారు. బ్యాంకుల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ డిజిటల్ ఇండియా – పవర్ టు ఎంపవర్ (డిజిటల్ సేవా – మోడల్ సిఎస్సి సెంటర్ ) పోస్టర్ ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో LDM జి. కుసుమా, ఆర్బిఐ బ్యాంక్ అధికారి ఎకె.కల్బోరి, జిఎండిఐసి జె. రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, గిరిజన శాఖ అధికారి రామేశ్వరి దేవి, పిడి మెప్మా డి. శంకర్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభకు భారీగా తరలిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## ఛలో నల్లగొండ సభను లక్షలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేసేందుకు కదలిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 13(వాయిస్ టుడే) కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కే ఆర్ ఎం బి కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు నల్గొండ బహిరంగ సభ కు కార్పొరేటర్ లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, రోజాదేవి రంగరావు, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి భారీ ర్యాలీతో మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రైతుల ప్రయోజనాలను గండి కొట్టే విధముగా కృష్ణా నది మీద ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేంద్రానికి దారాదత్తం చేస్తూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న విధానాలను మరియు కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణరివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు భారీ వాహన శ్రేణితో బయలు దేరడం జరిగినదని, కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు ఎంతకైనా పోరాడుతామని, తెలంగాణ రైతుల ప్రయోజనాలను గండి కొట్టే విధముగా కృష్ణా నది మీద ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేంద్రానికి దారాదత్తం చేస్తూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ గర్జనకు లక్షలాదిగా తరలి రావాలని కోరుతున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మన ప్రియతమ నాయకుడు, తెలంగాణా సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించుకోవడం జరుగునని, కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరిని నిరసిస్తూ నల్లగొండ వేదికగా నిలదిస్తోందని, నీళ్ల కోసం ఎంతకైనా పోరాడుదామని, మన నీళ్ల కోసం మనకు మరో పోరాటం తప్పదని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పదేండ్లు తెలంగాణ సస్యశ్యామలం చేశాడని, రైతు ప్రభుత్వమని , రైతులకు రైతు బంధు, రైతు బీమా, వంటి పథకాల తో రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మహేంద్రకర్ ప్రభాకర్, శోభాబాయి దంపతుల 46వ వివాహ వార్షికోత్సవము



కూకట్పల్లి, ఫిబ్రవరి 13(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గంలో V6 కెమెరామెన్ శ్రీకాంత్ తల్లిదండ్రులు ఆల్విన్ రిటైర్డ్ ఉద్యోగి మహేంద్రకర్ ప్రభాకర్ సతీమణి శోభాబాయి దంపతుల 46వ వివాహ వార్షికోత్సవము ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా బోహరా ప్రవీణ్ కుమార్,సీనియర్ పాత్రికేయులు దాదె వెంకట్ వారికీ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయ విద్యావిధానం ద్వారా సమగ్ర విద్యాభివృద్ధి జరుగుతుంది

### ఓయూ విసి ప్రొఫెసర్ రవీందర్



సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ విద్యావిధానం ద్వారా సమగ్ర విద్యాభివృద్ధి జరుగుతుందని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సర్ ప్రొఫెసర్ రవీందర్ పేర్కొన్నారు. ఎంపవరింగ్ స్కూల్ గర్ల్స్ ఆఫ్ తెలంగాణ రోల్ ఆఫ్ కేజీబీవీస్ ఇన్ ది లైట్ ఆఫ్ ఎన్ఐపీ 2020' అనే అంశంపై ఓయూ ఎడ్యుకేషన్ కళాశాలలో ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ప్రారంబోత్సవానికి ముఖ్య అతిథిగా రవీందర్ హాజరయ్యారు. అనంతరం వర్క్ షాప్ కోఆర్డినేటర్, ఎన్సీటీఈ ఎస్ఆర్సీ సభ్యుడు డాక్టర్ పి. శంకర్ మాట్లాడుతూ ఐసీఎస్ఎస్ఆర్ మంజూరు చేసిన ప్రాజెక్టులో భాగంగా తాము రాష్ట్రవ్యాప్తంగా 54 కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ)లలో మూడు వేల మంది విద్యార్థులతో అధ్యయనం చేసినట్లు చెప్పారు. ఆ అధ్యయనం నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించే ముందు దానికి సంబంధించిన వారితో ఈ వర్క్షాప్ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బాలికా సాధికారతకు కేజీబీవీలు ఎలా ఉపయోగపడుతున్నాయనే అంశంపై తాము లోతుగా అధ్యయనం చేశామన్నారు. ఆ పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోవడం కొంత లోటుగా ఉందని అభిప్రాయపడ్డారు. లైబ్రెరీ, ల్యాబ్ల ఏర్పాటుతో పాటు శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేయాలని, కాస్మొటిక్ చార్జీలు రెగ్యులర్ అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్క్ షాప్కు కేజీబీవీ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రాజెక్టు ఆఫీసర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు, ఆశా వర్కర్లు, వివిధ యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో యూజీసీ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, సమగ్ర శిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేశ్ చంద్ర, ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్లు రఫీ మహమ్మద్, డాక్టర్ అనుగంటి సురేశ్, డాక్టర్ వివేక్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ఆర్ట్స్ కళాశాల వద్ద ఎస్టీఎస్ఎ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్టీఎస్ఎ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమానికి ఓయూ ప్రొఫెసర్ కాసీం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ప్రభుత్వం విద్యారంగానికి సరైన నిధులు కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. దీనిపై విద్యార్థి లోకం నినదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఎస్టీఎస్ఎ రాష్ట్ర అద్యక్షుడు తాళ్ళ అజయ్ మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. అనేక సమస్యలతో విద్యారంగం కొట్టుమిట్టాడుతోందన్నారు. మెస్ బకాయిల మాఫీ,ఉచిత మెస్ సౌకర్యం,ఫెలోషిప్ లు అందించడం,ఫీజుల తగ్గింపు వంటి తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. గురుకుల వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. లెందంటే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మనోజ్,ప్రసాద్,నవీన్, జమదగ్ని పాల్గొన్నారు.




## హైదరాబాద్ ప్రజలకు మరింత మేలు చేస్తాం

### అభివృద్ధి కార్యక్రమాల్లో స్వచ్ఛంద సేవ సంస్థలు పాల్గొనడం సంతోషం

### ముషీరాబాద్‌లోని పలు అభివృద్ధి పనుల్లో పాల్గొని మాట్లాడిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): నగర ప్రజలకు మరింత మేలు చేసేలా మౌలిక వసతులు పెంచేలా భారత ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆసుపత్రిలో మెడిసిన్స్ సిబ్బందికి వసతులు కల్పిస్తూ, బస్తి దావఖానాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్లోని ఎస్ వి ఈ ఎస్ ఉన్నత పాఠశాలలో అభినందన ఆప్నాఘర్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మించిన షెడ్డు, ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన పవర్ బోర్ ను ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ తో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు బస్తీ లలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా పవర్ బోర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సేవకులుగా వచ్చిన అటెండర్స్, ఆశ వర్కర్లు, వర్కర్లను దృష్టిలో ఉంచుకొని షెడ్డు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే సుమారు 33 ఆసుపత్రిలో కేంద్ర నిధులతో షెడ్డు నిర్మాణం పూర్తయ్యాయని, భవిష్యత్తులో ప్రజల మేలు కోసం ఆస్పత్రులను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభినందన అప్నా ఘర్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ ఈ భవాని, రమేష్ రామ్,విశ్వనాథ్ శాస్త్రి, నరేష్, కిషోర్, శేష సాయి, కౌదన్య ప్రసాద్, రాజేందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, చంద్రశేఖర్, మురళి, శ్రీధర్, కిషోర్ తోపాటు ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శోభాయమానంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథయాత్ర

జమ్మికుంట (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని ఆభాది జమ్మికుంటలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం రోజు కన్నుల పండుగ నిర్వహించారు అదేవిధంగా సోమవారం రాత్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. జమ్మికుంటలోని పురవీధుల గుండా భక్తులు మహిళలు గోవింద నామస్మరణ చేస్తూ చిన్నారుల భరతనాట్యం కూచిపూడి నాట్యం మహిళల కోలాటాలతో అందరినీ ఆకట్టుకున్నారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిగా ఎల్.శ్రీలత బాధ్యతలు స్వీకరణ



రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) కరీంనగర్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిగా పని చేస్తున్న ఎల్.శ్రీలత బదిలీ పై వచ్చి మంగళవారం రంగారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎల్.శ్రీలత జిల్లా కలెక్టర్ శశాంక ను, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ లను మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లాలోని గ్రామీణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

ఆల్విన్ కాలనీ : ఫిబ్రవరి13(వాయిస్ టుడే) అల్విన్ కాలనీలో డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్ బస్తీలో పర్యటించి స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు వి.జగదీశ్వర్ గౌడ్, ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యను ప్రజలు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా మంగళవారం ఆయన వారి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని ప్రజలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మనెపల్లి సాంబశివరావు, శేషు, శిరీషా సత్తుర్, రవి, రఫిక్, కృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కి బై బై చెప్పినా మధురానగర్ వాసులు

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) బీ బోరబండ డివిజన్ మధురానగర్ లో గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మధురానగర్ వాసులు కానీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మధురానగర్ వాసులకు ఏమి అభివృద్ధి చేయలేదు గతంలో డిప్యూటీ మేయర్ గా ఉన్న బాబా ఫసియుద్దీన్ రోడ్లు వేపించారు కమిటీ హాల్ కట్టించారు ప్రతిరోజు ప్రజల్లో అందుబాటులో ఉండే నాయకుడు ఆ నాయకుడు బాబా ఫసియోద్దీన్ కాంగ్రెస్లో చేరినందున మేమందరము మధురానగర్ బస్తీ వాసులు త్వరలో కాంగ్రెస్ లో చేరిపోతున్నామని తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధ్యానత

### నియోజకవర్గం నించార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 13(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం ఫతేనగర్ డివిజన్ లో ముఖ్యనాయకులతో కలిసి ఇందిరా గాంధీ నగర్, ప్రభాకర్ రెడ్డి నగర్ కాలనీలలో విస్తృతంగా పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తొందరగా పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్,టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ సూరజ్ తివారి,కాంటెస్టడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్,నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ సీటకోరు కృష్ణ,అబ్దుల్ బాకీ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో మళ్ళీ దొంగలు ... భద్రత గాలి కొదిలిన బి సెక్యూర్



సికింద్రాబాద్, ఫిబ్రవరి 13: (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం సాయంత్రం చైన్ స్నాచింగ్ ఘటన చోటు చేసుకుంది. క్యాంపస్లోలోని ఆక్సిజన్ పార్కుకు వాకింగ్ కోసం వచ్చిన తల్లీకూతుళ్లపై దుండగుడు దాడిచేసి వారి నుంచి బంగారు ఆభరణాలు లాక్కొని పారిపోయాడు. పోలీసుల కథనం ప్రకారం డీడీ కాలనీలో నివాసముండే స్వాతి (40), తన తల్లి వెంకటరమణ (65)తో కలిసి వాకింగ్ వచ్చింది. ఈ క్రమంలో స్వాతి వాకింగ్ చేస్తుండగా మంకీ క్యాప్ ధరించిన దుండగుడు ఆమెపై దాడిచేసి నాలుగు తులాల మంగళసూత్రాన్ని లాక్కునే ప్రయత్నం చేశాడు. ఇందులో రెండు తులాల గొలుసును ఆమె పట్టుకోగా, రెండు తులాల గొలుసు చోరీకి గురైంది. అంతలో అక్కడికి ఆమె తల్లి అరుస్తూ తనపై కూడా ఆ దుండగుడు దాడి చేశారని పేర్కొంది. ఆమె మెడలోని రెండు తులాల మంగళసూత్రంలో అర తులం మాత్రం పోకుండా పట్టుకుంది. మొత్తమ్మీద మూడున్నర తులాల ఆభరణాలు చోరీకి గురయ్యాయి. అంతలో బాధితులు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ, ఈ విషయంలో పోలీసులు వివరాల వెల్లడించడంలో తీవ్ర జాప్యం చేశారు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విద్యార్థులు చర్చించుకుంటున్నారు. మరోవైపు ఉస్మానియా యూనివర్సిటీలో భద్రతపై విద్యార్థి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్సిజన్ పార్కు పక్కనే సెంటెనరీ వుమెన్స్ హాస్టల్ ఉండడంతో అందులోని హాస్టల్ విద్యార్థినులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రిటైర్డ్ ఆర్మీ అధికారులతో పటిష్టమైన భద్రత కల్పిస్తున్నామని ఓయూ అధికారులు ఊదరగొడుతున్నా అది కేవలం నీటి మీద రాతలుగానే కనిపిస్తున్నాయని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల లేడీస్ హాస్టళ్లలోకి దుండగులు ప్రవేశించడం వంటి ఘటనలు చోటు చేసుకున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని వాపోతున్నారు.

## హుజూరాబాద్ ఏసిపిగా భాద్యతలు చేపట్టనున్న శ్రీనివాస్



వాయిస్ టుడే – హుజూరాబాద్: హుజూరాబాద్ ఏ సి పి గా భాద్యతలు చేపట్టనున్న శ్రీనివాస్ జీ. ఈటల రాజేందర్ హాయం లో 2014 లో జమ్మికుంట సి ఐ గా పని చేసిన శ్రీనివాస్ జీ అందరికీ సుపరిచితుడే ఇపుడు అతడిని హుజూరాబాద్ ఏ సి పి గా నియమిస్తున్నట్లు డిజీపి రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు త్వరలోనే ఆయన భాద్యతలు చేపట్టనున్నారు.

## మానవత్వాన్ని చాటిన ట్రాన్స్ జెండర్ గాజుల హరిత



వాయిస్ టుడే – వీణవంక: వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు ఇటీవల వ్యవసాయ కూలి పనుల నిమిత్తం పనికి వెళ్లగా ఫిట్స్ వచ్చి పొలంలోని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ గాజుల హరిత మృతుని కుటుంబాన్ని మంగళ వారం తమ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి , కుటుంబ స్థితిగతులను తెలుసుకొని ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ట్రాంజెండర్ హరిత మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన రాజు కూలి పని చేసి ముగించుకొని వద్దామనుకున్న సమయంలో శుభ్రం చేస్తుండగా దురదృష్టవశాత్తు మరణించడం నన్ను కలిసి వేసిన బాధను వ్యక్తం చేశారు ఇలాంటి నిరుపేదల కుటుంబాలకు అండగా నిలవాల్సిన రాజకీయ నాయకులు ప్రజలు అండగా నిలువకపోవడం బాధాకరమైన ఆవర్తన వ్యక్తం చేశారు మీ కుటుంబాన్ని ఆర్థికంగా, డబుల్ బెడ్ రూమ్, పిల్లలను నాణ్యమైన విద్యపై గురుకులాలను చేర్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా మృతుని కుటుంబ సభ్యులకు తన సహాయ సహకారాలు అందజేస్తారని సామాజిక బాధ్యత అనేక సేవా కార్యక్రమాలు చేశానని గాజుల హరిత తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లు కనిపించనీ దేవుళ్లను పూజించడం కంటే ఆపదలో ఉన్న వారిని ఆదుకొని పుణ్యం చేసుకోవాలని కోరారు.

## కొందరు కౌన్సిలర్లు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు

**జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు**



వాయిస్ టుడే – జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మంగళవారం రోజున ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు కౌన్సిలర్లు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని అలాంటి వారికి భయపడి ప్రసక్తి లేదని తెలియజేశారు. సోమవారం రోజు రాత్రి ఒక ప్రైవేట్ ఫంక్షన్‌లో తనకు తారసపడిన కౌన్సిలర్ రాజు తనను హేళన చేశారని పద్ధతి మార్చుకోవాలని చెప్పినప్పటికీ వినకపోగా కవ్వింపు చర్యలకు పాల్పడ్డాడని చెప్పారు. తనపై అవిశ్వాసం పెట్టిన సమయంలో ఐదు లక్షల రూపాయలు తీసుకొని మోసం చేశాడని ఆరోపించారు. నేను అవినీతి చేశానని పదేపదే చెప్పుకుంటున్న కౌన్సిలర్లు దమ్మొంటే నిరూపించాలని సవాల్ విసిరారు. కొంతమంది కౌన్సిలర్లు తనను డబ్బులు అడిగారని తాను ఇవ్వనందుకే అవిశ్వాసం పెట్టారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో చైర్మన్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ నన్ను కొట్టేందుకు ప్రయత్నించాడు

**జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ రాజు**



వాయిస్ టుడే – జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ రాజు తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు ఇటీవల జరిగిన ఒక ప్రైవేట్ ఫంక్షన్‌లో తనతో అసభ్యకరంగా మాట్లాడాడని తనపట్ల దుర్సుగా ప్రవర్తించాడని ఆరోపించారు. అంతేకాకుండా కొట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో చైర్మన్‌పై ఫిర్యాదు చేశానని వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య పొనగంటి రాము పొనగంటి సారంగం దిడ్డి రాము మరియు ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సమాచార శాఖ హెడ్ ఆఫీస్‌కు డిపిఆర్ఓ దశరథం బదిలీ



రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ) సమాచార, పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కు డిపిఆర్ఓ మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల బదిలీల నేపథ్యంలో డిపిఆర్ఓ మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు.ప్రస్తుతం సమాచార హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో మామిండ్ల దశరథం కొనసాగుతూ. జిల్లా ఇంచార్జీ బాధ్యతలు చూస్తున్నారు. ఇదే జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ వీరి స్వగ్రామం. రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఐదున్నర సంవత్సరాలు గా మామిండ్ల దశరథం సేవలు అందించారు. సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్, జగిత్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి గానూ పని చేశారు. ఫ్రెండ్లీ ఆఫీసర్ గా పేరుపొందారు. గతంలో కీలకంగా ఉన్న సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమర్థవంతంగా పని చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రత్యేక డాక్యుమెంటరీ లు రూపొందించారు. మీడియా ను ఎప్పటి కప్పుడు సమన్వయం చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చడంలో విశేష కృషి చేశారు. కరీంనగర్ డిపిఆర్ఓ కార్యాలయంలో అదనపు పౌర సంబంధాల అధికారి గా పని చేసిన శారద ను ఇక్కడికి బదిలీ చేసి ఇంచార్జీ డిపిఆర్ఓ గా నియమించారు.

# చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారంగా మారిన శ్రీ మహాసరస్వతి అమ్మవారు

**– మరో బాసరల.. దివ్య క్షేత్రంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయం**

**–14న వసంత పంచమి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం**



కరీంనగర్ ఫిబ్రవరి 13(వాయిస్ టుడే)దక్షిణ భారతదేశంలో ప్రప్రథమంగా శ్రీ మహాదుర్గాదేవి, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కరీంనగర్ లో కొలువుదీరిన మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి ఆలయం. దేవాలయంలో జరిగే విశిష్ట పూజలు, ముగ్గురు అమ్మవార్ల దివ్య దర్శనాల కోసం వచ్చే భక్త జనులతో తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా మారి సమస్త భక్త జనాల నీరాజనాలు అందుకుంటుంది. ప్రత్యేకించి ఇక్కడ ఆలయంలో కొలువుదీరిన శ్రీ మహా సరస్వతి అమ్మవారు చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా, మరో బాసర క్షేత్రంగా మారింది. ప్రధానంగా వసంత పంచమి పర్వదిన సందర్భంగా ఇక్కడ కొలువుదీరిన శ్రీ మహాసరస్వతి అమ్మవారి దర్శనం, చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమాలకు కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు శ్రీ మహాశక్తి ఆలయానికి తరలి వస్తున్నారు. ప్రతి ఏటా ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈనెల 14వ తేదీ బుధవారం రోజున వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేస్తున్నారు. ఆలయాన్ని పూలతో, ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా వసంత పంచమి పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం 4 గం.ల నుండి అమ్మవార్లకు పూజ, అభిషేకాలు, 8 గం.ల నుండి సామూహిక కుంకుమార్చన, పుస్తక పూజ, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సమస్త భక్తులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకుని, శ్రీసరస్వతి దేవి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాలుపంచుకొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## గ్రామీణ భారత్ బంద్‌లో ఉపాధి కూలీలు పాల్గొనాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

కరీంనగర్ ఫిబ్రవరి 13(వాయిస్ టుడే)ఈ నేల 16 న జరిగే గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొంటారని పనులు బంద్ చేయాలని కోరుతూ డిఆర్డీవో శ్రీలత గారికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పక్కన పెట్ట రైతు వ్యవసాయ,కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పెట్టుబడిదారీ వర్గాలకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిందని, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి 4 లేబర్ కొడులను తెచ్చారని ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా పోయాయని,పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో బతుకు భారం అయ్యి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు.రైతు సంక్షేమాన్ని వదిలి కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతులు వరి వ్యవసాయ భూముల్లో కూలీలుగా మారే చట్టాలు తెచ్చిందని విమర్శించారు. దేశంలోని పేద వర్గాలకు చేతి నిండ పని కల్పించాలనే లక్ష్యంతో పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నరేంద్రమోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని అందులో భాగంగానే ప్రతి బడ్జెట్లో కేటాయింపుల్లో కోత పెడుతున్నారని,కూలీలను ఉపాధి పనులకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేల 16 దేశ వ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో అన్ని స్థాయిల్లో రైతులు, వ్యవసాయ కూలీలు,ఉపాధి కూలీలు, వివిధ రంగాల్లో పని చేస్తున్న కూలీలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు నాయకులు కంది రవీందర్ రెడ్డ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఎస్ కళాకారులు అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చైతన్య పరచాలి

**: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే): తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లాలోని ప్రభుత్వ అంధుల మరియు బధిరుల అశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించి చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల విధులపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అంధుల మరియు బధిరుల ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు వారంలో 5రోజులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆ పిల్లలను చైతన్య పరచాలని ఆదేశించారు. ఏదైన విషయం గురించి చదివే దానికన్న, దానిని విని చూడడం ద్వారా ఆ విషయ%శీ% త్వరగ చేరుకుంటుంద కాబట్టి ప్రభుత్వ అంధుల మరియు బధిరుల అశ్రమ పాఠశాలల్లో చదివే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, సాంస్కృతిక సారధి కళాకారులు వారంలో 5 రోజులు అంధుల,బదిరుల ఆశ్రమ పాఠశాలలకు వెళ్ళి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పరిశుభ్రత, రోజువారి అలవాట్లు మరియు స్నేహిత కార్యక్రమాల గురించి ఆటపాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని ఇతర సారధి కళాకారులు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి, సి సెక్షన్ కాన్పుల వల్ల కలిగే ఇబ్బందులు మహిళల్లో రక్తహీనత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆస్పత్రుల్లో ముహూర్తపు జననాలు, బాలల సంరక్షణ ఆరోగ్యం, స్నేహిత స్నేహిత గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన విద్యా విధానం, ఆస్పత్రుల్లో ఆధునిక సదుపాయాలు, సురక్షిత నేటి వినియోగం, హెల్మెట్ డ్రైవింగ్, జెండర్ ఎడ్యుకేషన్, పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు, ఎలాంటి ఆహారం తీసుకోవాలి, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టి ఆహారం మొదలగు కార్యక్రమాలను, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విధానం ద్వారా అందిస్తున్న విద్య, పచ్చదనం పరిశుభ్రత మొదలగు కార్యక్రమాల గురించి క్లుప్తంగా విశధీకరించేలా ఆట పాట కార్యక్రమాల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా నృత్య రూపకంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులకు కలెక్టర్ సూచించారు. సమాజం అభివృద్ది పథంలో పయనిస్తున్న తరుణంలో, ఎప్పటికప్పుడు ప్రజల ఆలోచన విధానాలకు తగ్గట్టుగా ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సమాచార శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ కలీమ్, జిల్లా సాంస్కృతిక సారది 22 మంది కళాకారులు వడ్లకొండ అనిల్, దుర్గ మురళి,జి.కోమల, వొల్లాలవాణి టి.రాజు,ఎం.సౌమ్య, ఎండి నిజాముద్దీన్,కె. తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి**

**నెల రోజుల్లోగా గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



వేములవాడ, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను, గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను, గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడ పట్టణంలో అదనపు కలెక్టర్ పి.గౌతమితో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### శివరాత్రి లోగా శివార్చన స్టేజ్ సిద్ధం చేయాలి

మహాశివరాత్రి జాతర లోగా గుడిచెరువు ప్రాంగణంలో 90 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న శివార్చన స్టేజ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం తగదని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు శివార్చన స్టేజ్ ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గుడిచెరువు ప్రాంగణంలో భక్తుల కోసం షెడ్ లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆలయ అధికారులకు సూచించారు.

### గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

12 కోట్ల రూపాయలతో చేపడుతున్న గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పర్యాటక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతమేరకు పనులు పూర్తయ్యాయి అనే వివరాలను ఆరా తీశారు. సివిల్ పనులు పూర్తయ్యాయని, రెయిలింగ్ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ల్యాండ్ స్కేపింగ్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అబ్బురపరిచేలా లైటింగ్ అమర్చాలని కలెక్టర్ సూచించారు.

### గ్రంథాలయ భవనం నెల రోజుల్లోగా పూర్తి చేయాలి

వేములవాడ తహశీల్దార్ కార్యాలయ సమీపంలో పాఠకులు, పోటీ పరీక్షలు సన్నద్ధమయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం 1 కోటి 45 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిలో వేగం పెంచి, రాబోయే నెల రోజుల్లోగా గ్రంథాలయ భవనాన్ని సిద్ధం చేయాలని సూచించారు.

### బీటీ రోడ్ విస్తరణ, డ్రైనేజీ, లేయర్ పనులు

### శివరాత్రి లోగా పూర్తి చేయాలి

వేములవాడ పట్టణంలో తెలంగాణ తల్లి చౌరస్తా నుండి కోరుట్ల బస్టాండ్ వరకు 600 మీటర్ల మేర 4 వరుసల రహదారి విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డుపై లేయర్ పనులను చేపట్టి మహాశివరాత్రి జాతర లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. బీటీ రోడ్ విస్తరణ, రోడ్డుపై లేయర్ నిర్మాణ పనులను చేపట్టి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేస్తామని తెలిపారు. సందర్శనలో పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఈఈ రాజేష్, పర్యాటక శాఖ ఏఈ జీవన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రైతు వ్యతిరేకి ప్రధాని మోడీ

## వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన

తొర్రూర్. ఫిబ్రవరి 13 వాయిస్ టుడే : దేశ రాజధాని ఢిల్లీలో రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న దేశ ప్రధాని మోడీ తన రైతు వ్యతిరేకి స్వభావాన్ని బయట పెట్టుకున్నాడని సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు లు ఆరోపించారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రోజు తోరూరు లో భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంచంపల్లి వీరన్న అధ్యక్షత వహించగా విశ్వేశ్వరరావు, రవి,అశోక్,సాయిలు మాట్లాడుతూ, గత రైతు ఉద్యమ సమయంలో దేశ ప్రధాని రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరసనగా ఢిల్లీకి తరలివస్తున్న రైతులను అడ్డుకోవడం సరికాదన్నారు.రోడ్డుమీద గుంతలు తవ్వటం,ఇనుప కంచెలు వేయటం, సిమెంటు నిర్మాణాలు చేపట్టటం దేశ రాజధాని సరిహద్దులు నేడు శత్రు దేశ సరిహద్దుల వలె మార్చారని వారు ఆరోపించారు. రైతు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,రైతు పండించిన పంటకు గిట్టుబాటు




ధర చట్టం చేయాలని,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ని భర్తరఫ్ చేయాలని, మంత్రి కొడుకును అరెస్టు చేయాలని తదితర డిమాండ్లపై సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాన్ని మద్దతుగా మంగళవారం తోరూరులో రైతు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మోడీ సర్కార్ రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉత్తరాది రాష్ట్రాల రైతులకు కల్పిస్తున్న అవరోధాలను ఆటంకాలను వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి గతంలో మాదిరిగా దేశమంతా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ముందుగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా బయలుదేరిన రైతులు కూరగాయల మార్కెట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడి నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ బిక్షపతి,ఎండి యాకూబ్, ఊడుగుల రాములు, ఉడుగుల లింగయ్య, సోమిరెడ్డి సగ్గం యాకయ్య, చిర్ర యాకయ్య, గణపురం లక్ష్మణ్, దర్గయ్య, సాయి మల్లు, గజ్జి యాకయ్య వెంకటేశ్వర్లు తొట్టె హరీష్, మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, యాదగిరి, గద్దల వెంకటయ్య ,యాకూబ్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి కుటుంబానికి చేయూత

తొర్రూర్ ఫిబ్రవరి 13, వాయిస్ టుడే : మండల పరిధిలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న అదే గ్రామానికి చెందిన కిన్నెర జంపయ్య ఆదివారం ఈతకు వెళ్లి మృత్యువాత పడడంతో మంగళవారం వారి కుటుంబానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో రూ.10,000 నగదు, క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి జంపయ్య కుటుంబాన్ని ఆదుకోవడం నా బాధ్యతగా భావించి ఈ ఆర్థిక సహాయాన్ని చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హరికృష్ణ చారి, వెంకన్న, రత్నశేఖర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ధనలక్ష్మి, సుగుణమ్మ, హేమలత, యాకుబి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్ర పూరిత విధానాన్ని ఎండకట్టండి

**చలో నల్గొండకు బయలుదేరిన టిఆర్ఎస్ శ్రేణులు**

**జెండాను ఊపి బస్సులను ప్రారంభించిన**
**జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు**




తొర్రూర్ , ఫిబ్రవరి 13, వాయిస్ టుడే : తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నల్లగొండలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బయలుదేరిన పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండలం నుండి సుమారు 300 మంది నాయకులు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరారు. జెడ్పిటిసి శ్రీనివాస్ ,పార్టీ అధ్యక్షులు సీతారాములు, ప్రధాన కార్యదర్శి ప్రమోద్ ,ఆయా గ్రామాల నాయకులు లేగల వెంకట్ రెడ్డి కాలు నాయక్, వెంకటరమణ, కుమార్ ,బిక్షపతి, మురళి, రమేష్, విశ్వకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేట బొడ్రాయి ఉత్సవాలకు హాజరైన ఏసిపి బోనాల కిషన్



వరంగల్ 13 పిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేటలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలలో మంగళవారం వరంగల్ ఏసీపి బోనాల కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు వెలిదె ప్రదీప్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఏసీపి బోనాల కిషన్ ఈ సందర్బంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, ఎస్సై వెంకన్న, ఉత్సవ కమిటీ బాధ్యులు కొల్లూరి యోగానంద్, గుండు పూర్ణచందర్, కెడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ, కేడాల మల్లేశం, నాయిని అశోక్, మంతెన సునీత, బజ్జూరి వీరేశం, ఆర్ వై ఎఫ్ సభ్యులు ఉన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్లో ఎస్ఎస్సి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ప్రారంభం



నర్సంపేట( వాయిస్ టుడే) నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో మంగళవారం రోజున ఎస్ ఎస్ సి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ జరిగింది. ఈ వెరిఫికేషన్ కు గురిజాల గ్రామ పాఠశాల పిజి హెడ్ మాస్టర్ గుడిపుడి రాంచందర్ రావు ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ,నరేందర్ ఆబ్జర్వర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రష్మిత్ ఉపాధ్యాయులు మేరీ భారతి, పవన్,మురళి,సతీష్ ,శ్రీను నాగరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నర్సంపేట (వాయిస్ టుడే): చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయుల వ్యవహరించి పాఠాలను బోధించడం జరిగింది డీఈఓగా గుగులోతు చిత్రజ ఎంఈఓగా బానోతు సుమన్ పాఠశాల చైర్మన్గా గొడుగు స్నేహిత. ప్రిన్సిపాల్ గా కుండే అఖిల్ వైస్ ప్రిన్సిపల్ గా జాటోతు అంజలిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుల్లో రాణించాలన్నారు అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో జక్కుల జగదీశ్వర్ మేడి రమేష్ గౌడ్ కృష్ణమోహన్ వేణు గణేష్ , వైనాల రాజు పొన్నం రమేష్ ఆరే రాజు వీరాచారి బాలరాజు వెంకటేశ్వర్లు. కుమారు శ్రీనివాసు. కవిత ,సృజన ,పద్మ ,రోజా, స్వప్న దివ్యజ్యోతి, స్రవంతి, శైలజ సునీత, సంధ్య ,మౌనిక ,రజిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్



నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రమణమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ బృందం ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు దూడెల సాంబయ్య, మాజీ వార్డ్ నెంబర్ మెరుగు సాంబయ్య, పేరం బాబురావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మసూద్, అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్, నర్సంపేట పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, నాంపల్లి వెంకట్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు 5వ డివిజన్ అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షులు గిరగాని రమేష్, 13 డివిజన్ ఇంచార్జ్ శ్రీరామోజు మురళి, 14వ డివిజన్ అధ్యక్షులు డిష్ బాబా, 20వ డివిజన్ అధ్యక్షులు రామగౌని శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీను, మహమ్మద్ అయూబ్ ఖాన్, కొప్పు అశోక్, దేశి సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిన విద్యుత్ వైర్లు

**సకాలంలో స్పందించిన మాజీ ఎంపీటీసీ.**


**ప్రమాదాన్ని అరికట్టిన సెస్ లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ రాజం**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 13 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కిషన్ దాస్ పేట లో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా వైర్లు తెగిపోవడంతో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో వెంటనే కాలనీ వాసులు ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే ఒగ్గు బాలరాజు యాదవ్ సెస్ లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ రాజం కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ వైర్లు సరిచేయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైనది.పెద్ద ప్రమాదం ను తప్పించిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్లారెడ్డి పేటలో ఆధార్ కార్డు సెంటర్ ఏర్పాటు చేయండి

**– కరీంనగర్ ఎంపికి వినతి పత్రం అందించిన మాజీ ఎంపీటీసీ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 13 వాయిస్ టుడే ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఆధార్ కార్డు సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజాహిత కార్యక్రమములో బాగంగా ఎల్లారెడ్డి పేట కు వచ్చిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఎల్లారెడ్డిపేట లో గతంలో ఆధార్ కార్డు సెంటర్ ఉండగా దానిని కొన్ని కారణాల వల్ల తీసివేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట లో పది వేల జనాభా ఉందని ఆధార్ కార్డు సెంటర్ ఎల్లారెడ్డిపేటలో లేకపోవడంతో గొల్లపల్లి లో గల డెక్కన్ గ్రామీణ బ్యాంక్ లో గల ఆధార్ కార్డు సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గొల్లపల్లి కి,సిరిసిల్ల కు వెళ్లి ఆధార్ కార్డు తీసుకోవడానికి అనేక వ్యయ ప్రయాసలకు ప్రజలు గురవుతున్నారని ఎంపీ బండి సంజయ్ కుమార్ తో మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ అన్నారు.సాధ్యమైనంత తక్కువ సమయంలో ఆధార్ కార్డు సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఎంపీ అన్నారు.ఒగ్గు బాలరాజు యాదవ్ వెంట జ్యోతి తదితరులు ఉన్నారు.



## దేవాలయ ప్రతిష్టకు మంత్రిని ఆహ్వానించిన నారాయణపూర్ గ్రామస్తులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 13 వాయిస్ టుడే ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఫిబ్రవరి 22వ తేదీన జరిగే హనుమాన్ దేవాలయ ప్రతిష్టకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం హైదరాబాదులో కలిసి ఆహ్వానించారు.అలాగే రిటైర్డ్ ఐఏఎస్ కెవి రమణ చారిని కూడా ఆహ్వానించారు. పురాతన హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మానం చేయడం పూర్తయింది.ఈ నెలలో 20 21 22 తేదీలలో ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించాలని గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను దేవాదాయశాఖ రిటైర్డ్ ఐఏఎస్ కెవి రమణాచారి తో పాటు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. కలిసిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ దొమ్మాటి నరసయ్య, రామాలయ కమిటీ చైర్మన్ సూర నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ మహేందర్, నిమ్మ లక్ష్మీనారాయణ రెడ్డి,లింగాల నరసయ్య ఉన్నారు.



## రామ భక్తులకు ఘన స్వాగతం పలికిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి

వాయిస్ టుడే – జమ్మికుంట: కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని రామ భక్తులు ఈనెల 8వ తేదీ రోజున ప్రత్యేక రైలులో అయోధ్య వెళ్లి శ్రీరాముని దివ్య దర్శనం చేసుకొని తిరిగి వచ్చిన బీజేపీ జిల్లా ఉపాధయక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్,బీజేపీ నాయకులు,రామ భక్తులకు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో మంగళ హారతులు,పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడు పుట్టిన అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం 500 సంవత్సరాల హిందువుల కోరిక అని, గుడి నిర్మాణ పోరాటంలో అనేక మంది హిందువులు అసువులు భాషరని గుర్తుచేశారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఒక ప్రధాన అంశమని, దానిని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం చాకచక్యంగా చొరవ తీసుకొని ఎలాంటి గొడవలకు తావులేకుండా కోట్లాది హిందువుల కలను సహకారం చేశారని కొనియాడారు. ప్రత్యేక రైలులో వెళ్లిన రామభక్తులు భక్తి శ్రద్ధలతో,సంతోషంగా రాముని దర్శనం చేసుకుని తిరిగి వచ్చారని, అలాగే జిల్లాలోని అనేకమంది హిందువులు, రామభక్తులు రాముడు పుట్టిన అయోధ్యలో రామ మందిర దర్శనాన్ని చేసుకొని రాముని (దేవుని) కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 14 ఫిబ్రవరి, 2024

# వైష్ణవి మృతిపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**

**ఇమంపేట గురుకులలో చనిపోయిన విద్యార్థిని వైష్ణవి కుటుంబాన్ని పరామర్శించిన ఐద్వా, ఎస్ఎఫ్ఐ బృందం**



సూర్యాపేట: ఫిబ్రవరి13 (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట,ఇమాంపేట గురుకుల విద్యార్థిని వైష్ణవి మృతి పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని మృతి చెందిన వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో మృతి చెందిన గురుకుల కళాశాల విద్యార్థిని దగ్గుబాటి వైష్ణవి కుటుంబాన్ని ఐద్వా, ఎస్ఎఫ్ఐ బృందం పరామర్శించి,

వైష్ణవి మృతికి సంబంధించిన వివరాలను తల్లిదండ్రులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల కళాశాలలో వైష్ణవి మృతి చెందిన విశయంలొ అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ హాస్టల్ సిబ్బంది మీ అమ్మాయి ఉరేసుకొని చనిపోయిందని తల్లిదండ్రులకు చెబితే విద్యార్థిని శరీరంపై గాయాలు ఎలా అయ్యాయని ప్రశ్నించారు.వైష్ణవి చనిపోయాక తల్లిదండ్రులు, పోలీస్ లు రాకముందే డెడ్ బాడీ ని ఆసుపత్రి కి తీసుకెళ్లడం అనుమానాలకు దారి తీస్తుంది అన్నారు.విద్యార్థిని చదువుకున్న సమయంలో ఉన్న రూముని గురుకుల కళాశాలను సందర్శించే విధంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చొరవ తీసుకొవలన్నారు వైష్ణవి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని స్పష్టమైన ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో గురుకుల విద్యార్థిని భువనగిరిలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల మరణాలపై సమగ్ర వివరాలు తెలియాలంటే సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ మృతి చెందిన వైష్ణవి కుటుంబాన్ని పరామర్శించకపోవడం సరికాదన్నారు. ధర్నా ఫలితంగా ఇచ్చిన హామీ అమలు కోసం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. విద్యార్థులు ఆత్మహత్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపుదాస్ సాయికుమార్, ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి,కోట సృజన,మామిడి సుందరయ్య, అక్కినపల్లి వినయ్, నాగరాజు, రాణమ్మ శశిరేఖ, భిక్షమమ్మ, లక్ష్మి,తతిథరులు పాల్గొన్నారు.



## దొంతి మాధవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్

నర్సంపేట(వాయిస్ టుడే) హన్మకొండ లోని దొంతి స్వగృహంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కేంద్ర మంత్రి వర్యులు,మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అనంతరం ప్రస్తుత రాజకీయాలు,రానున్న పార్లమెంట్ ఎన్నికల పై చర్చించారు.

## నది జలాల హక్కుల కోసం ఉద్యమిస్తాం

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి) కృష్ణానది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో హనుమకొండ బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మీడియాతో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ (KRMB) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల కోసమే నాటి తెలంగాణ ఉద్యమం జరిగిందని, నేడు మళ్ళీ నీటి కోసం ఉద్యమిస్తామని, పోరాడుతామని అన్నారు. ప్రాజెక్టులు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేసింది కెసిఆర్ అని అన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం నీటి హక్కులను కేంద్రానికి వదిలిపెట్టడం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయడం అవుతుందని ఆరోపించారు. మెరుగైన పాలన అందించడం అంటే ప్రజలకు మంచి చేయాలి తప్ప అన్యాయం చేయకూడదని అన్నారు. మార్పు చేస్తామంటూ వచ్చిన కాంగ్రెస్ పేర్లు మార్చడం చిహ్నాలు మార్చడం తప్ప పాలనలో వైవిధ్యం ఏం లేదని ఏద్దేవా చేశారు. కాకతీయ కళా తోరణం రాచరికానికి కాదు సుపరిపాలనకు సూచిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి,సుందర్ రాజు యాదవ్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు నయీముద్దీన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,ముఖ్య నాయకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న గ్రామీణ బందు పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయండి

**ఏఐకేఎంఎస్. రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు**




సూర్యాపేట, ఫిబ్రవరి 13(వాయిస్ టుడే ప్రతినిధి) ఫిబ్రవరి 16 నా గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయుటకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ.సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అధికారం లోకి వచ్చిన పది సంవత్సరాలలో రైతులు,కార్మికులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి రకరకాల వేషాలు మోడీ వేస్తున్నాడన్నాడు. గతంలో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారన్నారు. రైతులకు మద్దతు ధరల చట్టం అమలుకు పూనుకోలేదని, రైతులపై పెట్టినఅక్రమ కేసులు ఎత్తివే లేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ చెప్పిన ప్రకారం 50 శాతం కలిపి మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎరువులపై సబ్సిడీలను తగ్గిస్తే ధరలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతు మరింత అప్పుల్లో కూరుకుపోతారన్నారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు . ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి లక్ష్మయ్య, బొడ్డు శంకర్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిర ఐ ఎఫ్ టు యు ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, వి. నరసింహారావు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి కిరణ్,బి ఓ సి జిల్లా కార్యదర్శి డి మధు, పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్,అరుణోదయ నాయకుడు గండు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా ఎర్రవరం ఆలయం

**ఎర్రవరం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా కృషి చేస్తాం**

**ఎర్రవరం ఆలయంలో జెసి వెంకట్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు**

కోదాడ, ఫిబ్రవరి13 (వాయిస్ టుడే ప్రతినిధి.) కోదాడ మండలంలోని ఎర్రవరం గ్రామంలో శ్రీ దూబగుంట లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లడం ఈ ప్రాంత వాసులకు శుభసూచకమని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. చారిత్రాత్మక ఆలయాలను ప్రభుత్వం పరిరక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ స్థానిక అధికారులు పాల్గొన్నారు.





## హుజుర్ నగర్ సీఐ బాధ్యతలు స్వీకరించిన చలమంద రాజు

హుజుర్ నగర్, ఫిబ్రవరి 13. (వాయిస్ టుడే ప్రతినిధి ) టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హుజుర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన సీ.ఐ చలమంద రాజు ను మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాల్వాలు,బోకెలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు. అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి. అజిత్ పాషా మాట్లాడుతూ గతంలో మఠంపల్లి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన చలమంద రాజు ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడుగా నిజాయితి,నిబద్ధతకు మంచితనానికి మారుపేరు తెచ్చుకున్న రాజకీయాలకతీతంగా పనిచేసే వ్యక్తిగా మంచి పేరు సంపాదించుకున్న అందరి మన్నాలను పొందిన సి.ఐ గా హుజూర్నగర్ రావటం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల మల్లయ్య, ఎంఏ అబ్దుల్ మజీద్,సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య,జింగిరాల సైదులు,లచ్చి మల్ల నాగేశ్వరరావు,పోతుల జ్ఞానయ్య,గొట్టేముక్కుల రాములు,తదితర ముఖ్య నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గురుకుల టీచర్ నియామకంలో రామాపురం నుంచి ముగ్గురు ఎంపిక







కోదాడ /నడిగూడెం: ఫిబ్రవరి 13(వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం రామాపురంకు చెందిన శ్రీమతి పప్పుల రజని, తిప్పి రెడ్డి సునీత, మందుల మంగమ్మ ఈ రోజు వెలుబడిన గురుకుల టీచర్ నియామకంలో పిజిటి సాధించారు. రామాపురం నుంచి మంగమ్మ,సునీత రజని.... ముగ్గురు గురుకుల టీచర్ ఉద్యోగం సాధించి నందుకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అభినందించారు.



## నాటు సారా కొరకు ఉపయోగించే బెల్లం పట్టిక తరలించే వ్యాపారులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు

హుజుర్ నగర్, ఫిబ్రవరి 13( వాయిస్ టుడే ప్రతినిధి ) హుజుర్ నగర్లో నాటు సారా కొరకు ఉపయోగించే బెల్లం పట్టిక తరలించే వ్యాపారులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజుర్ నగర్ ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి వ్యాపారస్తులను హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరు నుంచి తెలంగాణకు 30 క్వింటాళ్ల బెల్లం ,50 కేజీల పట్టికను అశోక్ లేలాండ్ వాహనం పట్టుకొని ఆ వాహనాన్ని సీజ్ చేశామని తెలిపారు. బెల్లంను సరఫరా చేసిన చిత్తూరుకు చెందిన బెల్లం వ్యాపారి దోమ నాగరాజు నాయుడుని అరెస్ట్ చేసేందుకు ఒక టీమ్ను పంపించి అతను అరెస్ట్ అయ్యేందుకు నిరాకరించగా చిత్తూరు పోలీసుల సహకారంతో అతన్ని అరెస్ట్ చేసి హుజుర్ నగర్ స్టేషన్కి తీసుకురావడం జరిగిందన్నారు. అతని పేరు మీద జిల్లాలోని వివిధ స్టేషన్లో కేసులు ఉన్నాయని అతని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా అతని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ టీంలో ఎస్సైలు ఎక్సైజ్ ఎస్సైలు జగన్మోహన్ రెడ్డి వెంకన్న రవి, నాగరాజు, నరేష్లు పాల్గొన్నారు.

## కడ్తాల్లో ముస్తాబైన 23 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం



సోన్, ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే) సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో నిర్మించిన 23 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపనకు సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. గ్రామానికి చెందిన గల్ఫ్ కమిటీ మిత్ర బృందం రూ. 8 లక్షలతో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించారు. బుధవారం వసంత పంచమిని పురస్కరించుకొని మధ్యాహ్నం 12.45 గంటలకు విగ్రహ ప్రతిష్టాపనకు అన్ని ఏర్పాట్లు చేశారు. హనుమాన్ ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## బెల్లంపల్లి MLA వినోద్ ఆదేశాల మేరకు NREGS నిధులతో సీసీ రోడ్ల పనులు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలానికి అభివృద్ధి నిమిత్తం విడుదలైనటువంటి NREGS నిధులు 1,44,00,000 (ఒక కోటి నలుపై నాలుగు లక్షల) తో సీసీ రోడ్ల పనులను మంగళవారం నెన్నెల మండలంలోని పలు గ్రామ పంచాయతీలు ఖర్జి, మన్నేగుడెం, పెద్ద లంబాడీ తండా, నెన్నెలలోని మారెమ్మ వాడ ఏరియా, సుంకరి వాడ, కర్జీ రోడ్ అటాచ్, చెంబులకుంట రోడ్డు, దుబ్బపల్లి వరకు నందులపల్లి, జోగపూర్, గొల్లపల్లి, మైలారం గ్రామపంచాయతీ లలో సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గోన్నారు.

## పద్మశ్రీ పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సన్మానించిన జిల్లా కలెక్టరు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఈనెల 19 న రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆచార్య కూరెళ్ల గ్రంథాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టరుకు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యకు మంగళవారం నాడు ఆయన ఛాంబర్లో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దేశ రక్షణ కోసం ఫిబ్రవరి 16న జరిగే బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు






**ఎస్.వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.**

**కార్మిక, కర్షక ఐక్యత తో కార్పోరేట్, మతతత్వ విధానాలను తిప్పికొడదాం.**

**-పోతినేని సుదర్శన్.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 13: మంగళవారం భారత దేశంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ ,మతతత్వ విదానాల నుంచి దేశాన్ని రక్షించుకోవడం కోసం ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె, బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పోతినేని సుదర్శన్ లు తెలిపారు, మంగళవారం నాడు మంచికంటి భవన్ లో సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహించారు, సమావేశాల ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు కాసాని అయిలయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు, అనంతరం ఎజె రమేష్, ఎం.జ్యోతి,కె.పుల్లయ్య లు అద్యక్షవర్గం గా సమావేశం జరిగింది, ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశాన్ని రక్షించాల్సిన పాలకులు దేశాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు, దేశ సంపదను, కార్మిక, కర్షక హక్కుల ను కాపాడుకోవడం కోసం ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె, బంద్ లో ప్రజాస్వామిక వాదులు,ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతూ, రైతులు, సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నదని విమర్శించారు, అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని,కనీస మద్దతు ధర చట్టం చేయాలని, కార్మిక చట్టాల మార్పులను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని,కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, పేదలను ధనవంతు లను చేస్తానని మాయమాటలు చెప్పిన మోడీ వందల కోట్ల ఆస్తి పరులకు దేశాన్ని అమ్మకానికి పెట్టారని విమర్శించారు, ఈకార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు ఎం సాయిబాబు, సి పిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, ఎంబి నర్సారెడ్డి,కారం పుల్లయ్య,లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీదర్, దొడ్డ రవికుమార్, భూక్యా రమేష్, వీర్ల రమేష్, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, యలమంచిలి వంశీ,గద్దల శ్రీను,కొండబోయిన వెంకటేశ్వర్లు,ఎస్ ఏ నబి,కున్సోత్ ధర్మ,, దొడ్డ లక్ష్మీనారాయణ, పిట్టల అర్జున్,గంగ,పద్మ,డి.వీరన్న,ఎస్ లక్ష్మి,బి.వీరభద్రం , హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 13 2024 (వాయిస్ టుడే) : మంగళవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి ఆధ్వర్యంలో శాంభవి విజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం ప్రారంభించారు 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 11 మంది శుక్లాలను గుర్తించి వారిలొ (S.C.C.L & E.H.S కార్డ్) హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న నలుగురిని శరత్ మాక్సి విజన్ ఐ హాస్పిటల్ హనుమకొండ కి ఏడుగురిని ల్లయన్స్ బెల్లంపల్లి ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ కోసం రిఫర్ చేశారు నలుగురిని ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక వాహనంలో ఎలాంటి రవాణా కర్చులు లేకుండా తరలించామని కంటి పరీక్షా నిపుణులు కొంకటి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి క్లబ్ సెక్రటరీ చక్రపాణి, పెద్ది రాజేందర్, నల్మా సంతోష్, శరత్ మాక్సిజన్ కంటి పరీక్ష నిపుణులు రఘు వారి సిబ్బంది, శాంభవి విజన్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు..

## పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి: జిల్లా కలెక్టర్



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి13,వాయిస్ టుడే : వచ్చే పార్లమెంట్ ఎన్నికలు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లాలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా పాటిస్తూ సహకరించాలని అన్నారు. తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4 లక్షల 55 వేల 437 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 2 లక్షల 26 వేల 991 మంది పురుషులు, 2 లక్షల 28 వేల 416 మంది స్త్రీలు, 30 మంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ పరిశీలన కార్యక్రమం ఈ నెల 14వ తేదీన ఈవిఎం గోదాములో ముగింపులో భాగంగా మాకు పోలింగ్ కార్యక్రమం ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈనెల 14వ తేదీన ఉదయం 8.30 గంటలకు హాజరు కావాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు సహాయక పోలింగ్ కేంద్రాలతో పాటు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి13,వాయిస్ టుడే: సంప్రదాయ చేతివృత్తులు, హస్త కళాకారులను బలోపేతం చేయడంతో పాటు ఆర్థికంగా చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేతి, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి సామర్థ్యాన్ని మెరుగుపరచి ఉత్పత్తి ఉత్పాదకతను పెంచేందుకు పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పథకంలో చేరిన వారికి సర్టిఫికెట్, గుర్తింపు కార్డు, శిక్షణ, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం, మార్కెటింగ్ లో ప్రభుత్వ మద్దతు అందించడం జరుగుతుందని, 18 కుల వృత్తులను ఈ పథకంలో చేర్చడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, కుటుంబంలో 18 సంవత్సరాల నిండిన ఒకరు మాత్రమే అర్హులని, విద్యార్హతతో సంబంధం లేకుండా కామన్ సర్వీస్ సెంటర్ లో ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి 5 నుండి 7 రోజుల ప్రాథమిక నైపుణ్యం, 15 రోజుల అదునాతన నైపుణ్య శిక్షణ ఇస్తూ రోజుకు 500 రూపాయల భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ పూర్తి అయిన తర్వాత 15 వేల రూపాయల టూల్ కిట్, ధ్రువీకరణ పత్రం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అర్హులైన అందరికీ లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం అందజేత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: రాజాపూర్ మండలంలోని గుండ్లపోట్లపల్లి గ్రామనికి చెందిన కీ"శే. మాడమోని రాములు కూతురు మైత్రి వివాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మాడమోని శ్రీను, యాదయ్య, గోపాల్, శేఖర్, శ్రీను, అజయ్ కూమార్, జంగయ్య, రవి, శివకూమార్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 11టన్నుల నిషేధిత గంజాయి దహనం



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి13) జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్లలో 142 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 11,061 కేజిల నిషేధిత గంజాయిని ఈ రోజు హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ 27 కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపిఎస్ మరియు సభ్యులైన ఓఎస్డి సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,పాల్వంచ డిఎస్పీ వెంకటేష్,మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది.ముందుగా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు.అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దింపుతున్న వారిని అరికట్టడం కోసం జిల్లా పోలీస్ శాఖలో రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్పీ రోహిత్ రాజుతో పాటు ఓఎస్డి సాయి మనోహర్,ఏఎస్పీ పరితోష్ పంకజ్,డిఎస్పీలు వెంకటేష్, రాఘవేంద్రరావు మరియు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్,నాగరాజు పాల్గొన్నారు.

## దేశానికి తిండి పెట్టే రైతాంగం.. రైతు లేనిదే రాజ్యం లేదు

**అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా బోధన్ మండల కమిటీ**

బోధన్ : అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా బోధన్ మండల కమిటీ తరపున ఢిల్లీలో కార్మికులు రైతులు తరపున ఢిల్లీ కార్మికులు రైతులు రైతాంగాన్ని హర్యానా ప్రభుత్వము పంజాబీ చతిస్గడ్ సరిహద్దుల్లో రైతులు వెళ్లే వెళ్ళనీయకుండా కేంద్ర ప్రభుత్వం పోలీసులని కాపులా పెట్టి 144 సెక్షన్ విధిస్తూ రైతాంగానే దేశద్రోహులుగా అరెస్టు చేయడం జరుగుతున్నది. దేశానికి తిండి పెట్టే రైతాంగం రైతు లేనిదే రాజ్యం లేదని ప్రభలో బాలు పలుకుతున్న పాలకులు, రైతుల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు చట్టాలను వెనక్కు తీసుకోవాలని రైతులకు గ్యారంటీ చట్టం తీసుకురావాలని పండించిన పంటలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తదితర డిమాండ్లపై వెళ్తున్న రైతులను అరెస్టు చేయడానికి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం తరపున మండల కమిటీ తరపున ఖండిస్తున్నాం. రైతుల హక్కుల సాధన కోసం ఏదైతే పోరాటం చేస్తున్నారు. సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాం. రేపు రైతు వ్యతిరేక అవలంబిస్తే రైతులందరినీ కూడగట్టి పోరాటం చేస్తామని తెలియజేస్తున్నాం. ఇందులో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ బోధన్ అఖిలభారత ప్రగతిశీల మండల అధ్యక్షులు పడాల శంకర్ ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు కార్మిక సంఘ మండల అధ్యక్షులు సీతారాం సలీం అశోక్ కబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందుకోనున్న జిల్లా అభ్యర్థులు

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- నేడు బుధవారం నాడు సాయంత్రం 4.00 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ కానిస్టేబుల్, ఎక్సైజ్, అగ్ని మాపక, రవాణా, జైళ్లు శాఖలకు సంబంధించి జిల్లాకు చెందిన 438 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను అందజేయనున్న నేపథ్యంలో వీరందరిని బుధవారం ఉదయం 9.00 గంటలకు భువనగిరి జూనియర్ కాలేజీ నుండి పది బస్సులలో హైదరాబాద్ పంపేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే తెలిపారు. మంగళవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో అయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి,జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ జయకృష్ణ, అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. అభ్యర్థులు వెళ్లి, వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపికైన బి పుష్పలత



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 13 2024 (వాయిస్ టుడే) : జాతీయ సైన్స్ డే వేడుకలను పురస్కరించుకుని అన్ని పాఠశాలల పిల్లలకు మంగళవారం జిల్లా స్థాయి లో ఉపన్యాసం, పేయింటింగ్, పాటలు, కవిత్వం, మొదలగు వాటికి నిర్వహించిన పోటీల్లో TSWRS JC GIRLS బెల్లంపల్లిలో 9వ తరగతి చదువుతున్న B. పుష్పలత ఉపన్యాసం లో మొదటి బహుమతి గెలుచుకుని 28న జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు మంచిర్యాల జిల్లా నుండి ఎంపిక అయినందుకు గాను ప్రిన్సిపల్ స్వరూప ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఇవిఎం యంత్రాల మొదటి దశ తనిఖీ మాక్ పోల్ నిర్వహణ

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే**




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇవిఎం యంత్రాల మొదటి దశ తనిఖీ అనంతరం మాక్ పోల్ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు.మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ లోని ఇవిఎం గోదాములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం యంత్రాల మాక్ పోల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 5 నుండి 12 వ తేదీ వరకు ఇవిఎం యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ ఎల్ సి) నిర్వహించడం జరిగిందని, ఈరోజు 733 కంట్రోల్ యూనిట్లకు సంబంధించి 5 శాతం చొప్పున 37 కంట్రోల్ యూనిట్లకు మాక్ పోల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మాక్ పోల్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారతీయ జనతా పార్టీ నుండి చందా మహేందర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి సోమ రవీందర్రెడ్డి, భారత రాష్ట్ర సమితి పార్టి నుండి కిరణ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహశీలుదారు సురేశ్, శ్రీకాంత్, ఇసిఐఎల్ ఇవిఎం ఇంజనీర్లు శ్రీరాములు, చంటి, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



## చింతల యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేత

భువనగిరి( వాయిస్ టుడే ప్రతినిధి):- ఈనెల 16 17 18 తేదీలలోగుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరుగు 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్ తో పాల్గొను యాదాద్రి జిల్లా క్రీడాకారులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చింతల యువసేన ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను చింతల యువసేన అధ్యక్ష కార్యదర్శులు కుతాడి సురేష్ వల్లపు విజయ్ లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అంతర్ జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోచ్ కోనేటి గోపాల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి చింతల యువసేన సభ్యులు మోతే మనోహర్, నాగారం నరేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ చింతలచెర్వు మినీ ట్యాంక్ బ్యాండ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

: డీసీఎంస్ ఛైర్మన్ కొత్వాల



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టు ఫిబ్రవరి13) పాత పాల్వంచలో చింతలచెర్వు కట్టపై నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీసీఎంస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. 10 కోట్ల రూపాయల వ్యయంతో పాత పాల్వంచ చింతలచెర్వు మినీ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణ పనులనులి మంగళవారం కొత్వాలలి పరిశీలించారు. నిర్మాణ వివరాలను ఇరిగేషన్ శాఖ అధికారులనులి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాలలి మాట్లాడుతూ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణం కోసం రైతులు యాసంగి పంటను నిలిపివేశారని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే రెండో పంట కూడా వేయలేక రైతులు అప్పులపాలు అవుతారని కొత్వాలలి అన్నారు.

**మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలి - కొత్వాల**

పాత పాల్వంచలో ఇంటింటికి మంచినీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కొత్వాల మున్సిపల్ అధికారులను కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, రానున్న వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కొత్వాలలి అన్నారు. ఈ కార్యక్రమాల్లో లిమున్సిపల్ ఏఈ రాజేష్, ఇరిగేషన్ ఏఈఈ బానోత్ మంగు నాయక్, కాంట్రాక్టర్ చిట్యాల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, రైతులు, పాల్గొన్నారు.



## ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ డ్రామాలు: బండి సంజయ్

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 13: అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతామనే భావనతో కాంగ్రెస్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు డ్రామాలు ఆడుతున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కేసీఆర్ రూ. లక్షల కోట్లు దోచుకున్నారని, కేంద్ర కమిటీ, నిపుణులు నివేదిక అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో సీబీఐ విచారణపై ఎందుకు తీర్మానం చేయలేదని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గొల్లపల్లి, బొప్పాపూర్‌లో మంగళవారం రాత్రి పాదయాత్ర చేశారు. మండల కేంద్రంతోపాటు గొల్లపల్లిలో అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొల్లపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల వాటాపై నల్గొండలో బీఆర్ఎస్‌కు సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మంత్రులు కాళేశ్వరాన్ని గతంలోనే సందర్శించి నాణ్యత లేదని పేర్కొన్నారని, శాసన సభను వాయిదా వేసి ఎందుకు సందర్శనకు వెళ్లారని ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాల్సిన బీఆర్ఎస్, కాంగ్రెస్ శాసస సభ ప్రతిష్టను దిగజార్చుతున్నాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల ప్రకటన రాబోతోందని గమనించిన కాంగ్రెస్ తమ హామీలు నెరవేర్చలేమని ఎన్నికల షెడ్యూలు సాకుతో తప్పించుకోవాలని చూస్తుంటే నిలదీయాల్సిన బీఆర్ఎస్ అందుకు సహకరిస్తోందని ఆరోపించారు. స్వయం ప్రకటిత మేధావి తనపై మాట్లాడుతున్నాడని, కేంద్రం చేసిన అభివృద్ధిని వివరిస్తుంటే ఎందుకు అంత అక్కసు వెల్లగక్కుతున్నారని ప్రశ్నించారు.

**టిక్కెట్ కోసం కొడుకు పేరు మార్చిన కేసీఆర్**

కేసీఆర్ తెలుగుదేశం పార్టీలో టికెటు కోసం టీడీపీ వ్యవస్థాపక అ?ధ్యక్షుడు ఎన్టీ రామారావు వద్దకు కల్వకుంట్ల అజయ్‌రావుగా ఉన్న తన కొడుకును తీసుకెళ్లి కే. తారకరామారావు అని పేరు మార్చారని బండి సంజయ్ ఆరోపించారు. పాస్‌పోర్టు బ్రోకర్, ముడతల చొక్కాలు వేసుకున్న మీ పుట్టుపుర్వోత్తారాలు తన వద్ద ఆధారాలతో ఉన్నాయని పేర్కొన్నారు. మీ బండారం బయట పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని, తన సవాల్‌ను స్వీకరించి సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం వద్దకు కేసీఆర్, కేటీఆర్‌కు వచ్చే దమ్ముందా? అన్నారు.

## మేడారం మహాజాతరలో నేడు మండమెలిగే పండగ




ములుగు జిల్లా: మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరలో భాగంగా నిర్వహించే క్రతువుల్లో మరో ప్రధాన ఘట్టానికి బుధవారం అంకురార్పణ జరుగనుంది. ఈరోజు ఉదయం మండమెలిగే పండగ నిర్వహించనున్నారు. సమ్మక్క కొలువైన మేడారం, సారలమ్మ ఉన్న కన్నెపల్లి, కొండాయిలోని గోవిందరాజులు, పూనుగొండ్లలోని పగిడిద్దరాజు గుడుల శుద్ధి కార్యక్రమం జరుగుతుంది. పుట్టమట్టితో గుడులు అలికి... మామిడి తోరణాలతో అలంకరణ చేస్తారు. అనంతరం మేడారంలోని సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుంచి డప్పుచప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ పసుపు, కుంకుమలతో మేడారం చుట్టూ ఊరేగింపు నిర్వహిస్తారు. అక్కడి నుంచి సమ్మక్క గుడికి వెళ్లి గిరిజన ఆడపడుచులు పూజలు చేస్తారు. ఆ తరువాత గ్రామ బొడ్రాయికి శుద్ధ జలంతో అభిషేకాలు చేస్తారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునేందుకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలో మేడారం సందడిగా మారింది.

## బీఆర్ఎస్‌కు మరో బిగ్‌షాక్



గ్రేటర్ లో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. గతకొంతకాలంగా బీఆర్ఎస్ అధిష్టానంపై మోతే శోభన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయన బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే, రెండు రోజుల్లో డిప్యూటీ మేయర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరతారని తెలుస్తోంది. ఉద్యమ కారులను కేసీఆర్, కేటీఆర్ అవమానిస్తున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు పార్టీ మారుతారని ప్రచారం జరుగుతుంది. ఇటీవల, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గ్రేటర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు డిప్యూటీ మేయర్ గైర్హాజరయ్యారు. దీంతో ఆమె కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారంటూ ప్రచారం జరుగుతూ వస్తోంది. తాజాగా శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇప్పటికే పార్టీలో చేరికపై రేవంత్ తో వారు చర్చలు జరిపినట్లు సమాచారం. వీరితో పాటు ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఉన్నారు.

## టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్‌గా అపూర్వరావు



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నూతన జాయింట్ డైరెక్టర్ గా కె.అపూర్వ రావు (ఐపీఎస్) బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్ లోని తన ఛాంబర్ లో ఆమె మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సీఐడీ, ఎస్పీగా విధులు నిర్వర్తిస్తోన్న అపూర్వరావుని టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ గా ప్రభుత్వం సోమవారం నియమించింది. హైదరాబాద్ చెందిన ఆమె.. 2014 ఐపీఎస్ బ్యాచ్ అధికారిణి. వనపర్తి, గద్వాల, నల్లగొండ జిల్లాలకు ఎస్పీగా గతంలో పనిచేశారు. టీఎస్ఆర్టీసీకి జాయింట్ డైరెక్టర్ గా ఒక మహిళా ఐపీఎస్ అధికారిణి నియమితులవడం ఇదే తొలిసారి. టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.అపూర్వరావుకు సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ (ఐపీఎస్) శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని ఆమెకు సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను ప్రాముఖ్యతను గుర్తించి టీఎస్ఆర్టీసీ చరిత్రలో తొలిసారిగా మహిళా ఐపీఎస్ అధికారిని జాయింట్ డైరెక్టర్ గా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సజ్జనర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## అది ప్రజల నిర్ణయాన్ని అపహాస్యం చేయడమే: తుమ్మల

'పాలిచ్చే బర్రెను వదులుకొని దున్నపోతుని తెచ్చుకున్నార'ని మాజీ సీఎం కేసీఆర్ నల్గొండ సభలో వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యాన్ని, ప్రజల నిర్ణయాన్ని అపహస్యం చేయడమేనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. "వేదిక మీద పెద్ద పెద్ద వ్యాఖ్యలు చేసే మీరు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం గురించి హేళనగా మాట్లాడటం ఆక్షేపణీయం. మాజీ సీఎంగా మీరు మాట్లాడే భాష ప్రజాస్వామ్య విలువలకు లోబడి లేదని ప్రజలు భావిస్తున్నారు. ఓడిపోయిన 60 రోజులకే అధికారం గురించి ఇంత ఆరాటపడటం, ఇంత అసహనానికి గురవడం మీ ఆంతర్యాన్ని చెప్పకుండానే తెలియజేస్తోంది. వాస్తవాలను మరచి మీరు చేస్తున్న వ్యాఖ్యలు దొంగే దొంగ అన్నట్లుగా ప్రజలు భావించే అవకాశంగా ఉంది.' అని మంత్రి తుమ్మల అన్నారు.

## రెండేళ్ల పాపకు అరుదైన వ్యాధి! మందులకు నెలకు 2.5 లక్షలు!

**ప్రజావాణి తలుపుతట్టిన నిరుపేదలైన తల్లిదండ్రులు..**



బేగంపేట, ఫిబ్రవరి 13: రెండేళ్ల పాప ఓ అరుదైన వ్యాధితో బాధపడుతోంది. చిన్నారికి మందుల కోసం నెలకు రూ. 2.5 లక్షలు ఖర్చవుతున్నాయి. ఆటో తోలుకొని బతికే ఆ తల్లిదండ్రులు ఇంత ఖర్చును ఎలా భరించగలరు? సాయం కోసం 'ప్రజావాణి' తలుపు తట్టారు. షేక్‌పేట దర్గాకు చెందిన మాలిక్ బాషా దంపతులకొచ్చిందీ సమస్య! బాషా దంపతుల వివరాల ప్రకారం.. పాపకు కాళ్లు సన్నబడటం, పొట్ట ఉబ్బడంతో ఓ పెద్దాస్పత్రిలో చూపించగా.. ఆ చిన్నారి ప్రపంచంలోనే చాలా అరుదైన గౌచర్ అనే వ్యాధితో బాధపడుతోందని, పూర్తిగా నయం కావాలంటే రూ. 25 లక్షల నుంచి రూ. 30 లక్షల దాకా ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. ప్రస్తుతం మందులకు నెలకు రూ. 2.5 లక్షలు అవుతున్నాయి. అయితే పాపకు అవసరమైన వైద్య సేవలు అందించడంతోపాటు మందులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న ఆరోగ్య శ్రీ అధికారులను నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ ఆదేశించారు. కాగా మంగళవారం ప్రజావాణి కోసం ప్రజాభవన్ వద్ద పెద్ద ఎత్తున జనం బారులుతీరారు. మొత్తంగా 2056 దరఖాస్తులొచ్చాయి. కాగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు 500 ప్లాట్లను కబ్జా చేశారని కృష్ణానగర్ ప్లాట్స్ ఓనర్స్ సభ్యులు ఫిర్యాదు చేశారు. కుమార్తె ఇంట్లో నుంచి బయటకు గెంటేసిందని, న్యాయం చేయాలని మల్కాజిగిరికి చెందిన సంగమేశ్వరరావు ప్రజావాణికి రావడంతో అతడిని బేగంపేటలోని నైట్ షెల్టర్‌లో చేర్పించారు. ఖైరతాబాద్‌లోని ఎం.ఎస్ మక్తా సమీపంలోని రాజ్‌నగర్‌లో మూడు నెలలుగా తాగునీరు సక్రమంగా రావడంలేదని పలువురు మహిళలు ఖాళీ బిందెలతో ప్రజావాణికి వచ్చారు. మేడిపల్లిలోని పర్వతాపూర్‌లో తమకు ఇచ్చిన 123 డబుల్ బెడ్‌రూం ఇళ్లను స్థానిక కాక్పొరేటర్ అనుచరులు కబ్జా చేశారని బాధితులు సుందర్‌రావు, చాంద్‌పాషా, శ్రీను ప్రజావాణిలో పిర్యాదు చేశారు.

## ప్రొటీన్ పౌడర్ యూజ్ చేస్తున్నారా..?



శరీర ఆరోగ్యానికి విటమిన్స్, మినరల్స్, పోషకాలు, ఖనిజాలు వీటిల్లో ఏది తక్కువగా తీసుకున్నా.. బాడీపై ఎఫెక్ట్ పడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్ అనేది చాలా మంది అవసరం. ప్రోటీన్ సరిగ్గా అందక పోతే వివిధ జబ్బుల బారిన పడాల్సి వస్తుంది. ఇలా ప్రోటీన్ అందడం లేదనుకునే వారు ప్రోటీన్ పౌడర్ ను తీసుకోవడం కామన్ విషయం. జిమ్ లు, ఎక్సర్ సైజ్ లు చేసేవారు ఈ ప్రోటీన్ పౌడర్ ను ఎక్కువగా తీసుకుంటారు. కానీ దీని వల్ల చాలా రకాల సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకోండి.

**కిడ్నీ డ్యామేజ్ అవుతుంది:** ప్రోటీన్ ఎక్కువగా తీసుకుంటే కిడ్నీలు డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉంది. ప్రోటీన్ మోతాదు ఎక్కువ అయితే యూరిన్ కాల్షియం విసర్జన, అతి మూత్ర సమస్యలు, మూత్ర పిండాల పని తీరుకు అంతరాయం కలగడం, కిడ్నీలో రాళ్లు ఏర్పడటం వంటి సమస్యలు వస్తాయి. అంతే కాకుండా క్యాన్సర్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**గట్ హెల్త్‌ని దెబ్బ తీస్తాయి:** ప్రోటీన్ పౌడర్లలో చాలా రకాలు ఉంటాయి. వీటిల్లో టేస్ట్ కోసం స్వీటెనర్స్, కలర్స్ వంటివి యాడ్ చేస్తూ ఉంటారు. వీటి వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఈ పదార్థాలు హెల్దీ గల్ బ్యాక్టీరియాను దెబ్బ తీస్తాయి. అంతే కాకుండా జీర్ణ సమస్యలు కూడా తలెత్తవచ్చు. కొంత మందికి ఈ ప్రోటీన్ పౌడర్ పడక పోవడంతో వెయిట్ లాస్ కూడా అవుతారు.

**చక్కెర స్థాయిలు పెరుగుతాయి:** ప్రోటీన్ పౌడర్ ను తయారు చేయాలంటే ఎక్కువగా షుగర్ ని ఉపయోగిస్తారు. దీని వల్ల ఇన్సులిన్ స్పీడ్ గా పెరుగుతుంది. దీని వల్ల బ్లడ్ లో షుగర్ లెవల్స్ పెరిగే అవకాశం ఉంది. అంతే కాకుండా డయాబెటీస్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

**హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్:** కొన్ని రకాల ప్రోటీన్స్ పౌడర్స్.. సోయా బేస్డ్ ఉంటాయి. వీటిని తెలీకుండా తీసుకోవడం వల్ల శరీరంలో హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్ సమస్యలు తలెత్తుతాయి. దీని వల్ల పలు రకాల అనారోగ్య సమస్యలతు తలెత్తవచ్చు. సోయాలో అమైనో ఆమ్లాలు, ఫైటో ఈస్ట్రోజన్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి కారణంగా అలసటగా ఉండటం, కోరికలు తగ్గడం, రొమ్ము పరిమాణంలో మార్పులు రావడం జరుగుతాయి. కాబట్టి ఈ ప్రోటీన్ పౌడర్ తీసుకునే ముందు పలు జాగ్రత్తలు వహించాలి.